1. **నిర్వచనాలు**

1.1. "ఖాతా/లు" అంటే, యాక్సిస్ బ్యాంక్‌లో వినియోగదారుకి ఉన్న ఖాతా/లు అని అర్థం. ఎప్పటికప్పుడు సిఐబి సేవల కోసం ఇవి పరస్పరం కేటాయించబడ్డాయి మరియు యాక్సిస్ బ్యాంక్‌లో వినియోగదారుకి ఉన్న ప్రస్తుత, కొత్త మరియు భవిష్యత్తు ఖాతాలు అన్నీ అని అర్థం.

1.2. "వినియోగదారు" లేదా "క్లయింట్" లేదా "కంపెనీ" అంటే, ఈ నిబంధనలు మరియు షరతులు క్రింద సిఐబి సేవలు అందుకుంటున్న వ్యక్తి/సంస్థ అని అర్థం.

1.3. "సిఐబి" లేదా "ఇంటర్నెట్ బ్యాంకింగ్ సేవలు" లేదా "కార్పొరేట్ ఇంటర్నెట్ బ్యాంకింగ్" లేదా "సేవలు" అనేవి ఈ నిబంధనలు మరియు షరతుల్లో ఉపయోగించిన చోట యాక్సిస్ బ్యాంక్ తన వినియోగదారులకు అందించే సేవలను సూచిస్తాయి. వీటిలో డబ్బు బదిలీ / చెల్లింపు సేవలు (నెఫ్ట్ / ఆర్‌టిజిఎస్ / ఐఎంపిఎస్ సౌకర్యం), చెక్ / డిమాండ్ డ్రాఫ్ట్ / పే ఆర్డర్ సదుపాయం, చట్టబద్ధమైన & పన్ను చెల్లింపులు, వాణిజ్యం & విదేశీ మారకం సేవలు, ఆర్థికేతర సేవలు (చెక్ బుక్, డిడి, పాన్ అప్‌డేట్ మొదలైనవి) మరియు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంచబడే ఏవైనా ఇతర సేవలు మరియు యాక్సిస్ బ్యాంక్ ఎప్పటికప్పుడు అందించే అటువంటి సేవల సంబంధిత అన్ని సవరణలు కూడా ఉంటాయి.

1.4. "సూచన(లు)" అంటే, నిధుల చెల్లింపు లేదా బదిలీ కోసం ఇచ్చే ఏవైనా చెల్లింపు సూచనలతో సహా సేవల కిందకు వచ్చే కార్యకలాపాలను నిర్వహించేందుకు భద్రతా విధానాన్ని అనుసరించి యాక్సిస్ బ్యాంక్‌కి వినియోగదారు చేసే అన్ని కమ్యూనికేషన్లు లేదా అందించే సూచనలు అని అర్థం మరియు వాటిని కలిగి ఉంటుంది.

1.5. “ఓటిపి” అంటే, వన్-టైమ్ పాస్‌వర్డ్ / వన్-టైమ్ వ్యక్తిగత గుర్తింపు సంఖ్య అని అర్థం.

1.6. "ఆర్‌బిఐ" అంటే, భారతీయ రిజర్వ్ బ్యాంక్ అని అర్థం.

1.7. "ఎన్‌పిసిఐ" అంటే, నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా అని అర్థం.

1.8. "నిబంధనలు" లేదా "మార్గదర్శకాలు" అంటే, సేవలకు సంబంధించి ఆర్‌బిఐ, ఎన్‌పిసిఐ లేదా ఏదైనా ఇతర ప్రభుత్వ లేదా చట్టబద్ధ అధికార సంస్థ ద్వారా ఎప్పటికప్పుడు జారీ చేయబడిన అన్ని నిబంధనలు, నియంత్రణలు మరియు/లేదా మార్గదర్శకాలు అని అర్థం.

1.9. "భద్రతా విధానం" అంటే, ఒక ఆదేశం లేదా ఆదేశాన్ని సవరించే లేదా రద్దు చేసే ఒక కమ్యూనికేషన్‌ని ప్రాసెస్ చేయడానికి లేదా ధృవీకరించడానికి లేదా ఆదేశం ప్రసారంలో లేదా దాని విషయంలో ఉన్న లోపాలను గుర్తించడానికి, అది వినియోగదారునిదే అని నిర్ధారించడానికి యాక్సిస్ బ్యాంక్ ఎప్పటికప్పుడు నిర్దేశించే విధానం అని అర్థం.

1.10. "నిబంధనలు మరియు షరతులు" అంటే, ఇక్కడ పేర్కొన్న విధంగా, సవరించిన మరియు అనుబంధంగా ఉన్న ఈ నిబంధనలు మరియు షరతులు అని అర్థం.

1.11. "యూజర్లు" అంటే, సిఐబి ద్వారా వినియోగదారు ఖాతాలు యాక్సెస్ చేసే హక్కులు కలిగిన వినియోగదారు ప్రతినిధులు మరియు వీక్షణ హక్కులు కలిగిన యూజర్లు మరియు ఇన్‌పుట్ చేయడం, అప్‌లోడ్ చేయడం మరియు ధృవీకరణ, నిర్ధారణ మరియు/లేదా అధికారిక హక్కులు కలిగిన యూజర్లు ఇరువురిని కలిగి

ఉంటుంది. అలాంటి అధికార హక్కులను ఉమ్మడి ప్రాతిపదికన వినియోగదారు మంజూరు చేసినప్పుడు, సందర్భాన్ని లేదా అర్థాన్ని బట్టి, ఈ పదం అధికార హక్కులు కలిగిన అలాంటి ఉమ్మడి యూజర్లను సూచిస్తుంది.

1.12. "వెబ్‌సైట్ / సైట్" అంటే, www.axis.bank.in అనే వెబ్‌సైట్ లేదా యాక్సిస్ బ్యాంక్ ఎప్పటికప్పుడు తెలియజేసే అలాంటి ఇతర వెబ్‌సైట్ అని అర్థం.

1.13. “జిఎస్‌టి” అంటే, జిఎస్‌టి చట్టాల ప్రకారం వస్తువులు లేదా సేవలు లేదా రెండింటి సరఫరా మీద విధించే ఏదైనా పన్ను లేదా సెస్ లేదా రెండూ అని అర్థం.

1.14. “జిఎస్‌టిఐఎన్” అంటే, వస్తువులు మరియు సేవల పన్ను గుర్తింపు సంఖ్య అని అర్థం.

1.15. “జిఎస్‌టిఎన్” అంటే, వస్తువులు మరియు సేవల పన్ను నెట్‌వర్క్ అని అర్థం.

1.16. “జిఎస్‌టి చట్టాలు” అంటే, ఐజిఎస్‌టి చట్టం 2017, సిజిఎస్‌టి చట్టం 2017, యుటిజిఎస్‌టి చట్టం 2017 మరియు రాష్ట్రాల వారీగా ఉండే ఎస్‌జిఎస్‌టి చట్టాలు, 2017 మరియు సంబంధిత శాసనాల క్రింద జారీ చేయబడిన అన్ని సంబంధిత నియమాలు, నిబంధనలు, నోటిఫికేషన్లు మరియు సర్క్యులర్లు అని అర్థం.

1.17. DD-MM-YYYY తేదీ నాటి బోర్డు తీర్మానం (లేదా దానికి సమానమైనది) నిజమైనది మరియు చెల్లుబాటు అయ్యేది అని వినియోగదారు ధృవీకరిస్తున్నారు. బోర్డు తీర్మానం (లేదా దానికి సమానమైన దాని) ద్వారా, దరఖాస్తు ఫారంలో పేర్కొన్న ఖాతాలను నిర్వహించడం కోసం యూజర్లకు అధికారం ఇచ్చే హక్కు వినియోగదారుకి ఉంటుంది.

1.18. అప్లికేషన్ ఫారంలో పేర్కొన్న వివరాలు సరైనవని మరియు అందించిన ఇమెయిల్ ఐడి అధికారికమైనది అని వినియోగదారు ధృవీకరిస్తున్నారు.

1.19. (వినియోగదారుల ఇమెయిల్ ఐడి ప్రైవేట్ డొమైన్ కాకపోతే వర్తిస్తుంది) తమకు ప్రైవేట్ డొమైన్‌తో ఇమెయిల్ ఐడిలు లేవని మరియు కార్పొరేట్ ఇంటర్‌నెట్ బ్యాంకింగ్‌లో యూజర్ల కోసం పేర్కొన్న ఇమెయిల్ ఐడిలు పబ్లిక్ డొమైన్‌లో ఉన్నాయని వినియోగదారు నిర్ధారిస్తున్నారు. యూజర్ల కోసం పబ్లిక్ డొమైన్ ఐడీలు ఉపయోగించడం వల్ల నిధుల నష్టానికి దారితీసే ఏదైనా రాజీ, హ్యాకింగ్, దొంగతనం, సైబర్ నేరాలు సహా, కానీ వాటికే పరిమితం కాని వాటి నుండి ఉత్పన్నమయ్యే ఏవైనా మరియు అన్ని నష్టాల నుండి బ్యాంకుకి హాని కలగకుండా మరియు నష్టపోకుండా చూడడానికి వినియోగదారు బాధ్యత వహించాలి.

1.20. కార్పొరేట్ ఇంటర్‌నెట్ బ్యాంకింగ్ సదుపాయం అనేది వినియోగదారు(లు) అభ్యర్థన మేరకు మాత్రమే మంజూరు చేయబడుతుందని మరియు ఈ సదుపాయం అమలులో ఉన్న సమయంలో ఖాతాలో జరిగే అవకాశం ఉన్న లేదా జరిగే ఏ విధమైన హ్యాకింగ్ మరియు / లేదా ఫిషింగ్ దాడులు మరియు / లేదా సైబర్ సంబంధిత నేరాలతో పాటు వినియోగదారు ఖాతా నుండి మూడవ పక్షం ఖాతాకు నిధులు బదిలీ కావడం వల్ల సంభవించే నష్టానికి బ్యాంకు ఏ విధంగానూ బాధ్యత వహించదని వినియోగదారుకి తెలుసు. అందుబాటులోని అన్ని అవసరమైన జాగ్రత్తలూ బ్యాంకు తీసుకున్నప్పటికీ, మూడవ పక్షాల ద్వారా అలాంటి దాడులు జరిగే అవకాశాలను ఏ విధంగానూ కొట్టిపారేయలేమనే విషయం కూడా వినియోగదారుకి తెలుసు. ఈ విషయంలో, మా వైపు నుండి వచ్చే అలాంటి ఏవైనా క్లెయిమ్‌ల కోసం నష్టపరిహారం చెల్లించడం నుండి బ్యాంకుకి మినహాయింపు ఉంటుంది.

1.21. పేర్కొనబడిన యూజర్ల కోసం అందించబడిన ఇమెయిల్ ఐడి(లు) మరియు మొబైల్ నంబర్ చెల్లుబాటు అయ్యేవని మరియు బ్యాంక్ నుండి ఏదైనా / అన్ని కమ్యూనికేషన్ల కోసం ఉపయోగించబడతాయని వినియోగదారు అంగీకరిస్తున్నారు. ఈ కమ్యూనికేషన్లు అనేవి లావాదేవీలు/సమాచారం / యాక్సెస్ / అవగాహనకు సంబంధించినవై ఉండవచ్చు, వీటిని బ్యాంకు ఎప్పటికప్పుడు పంపవచ్చు.

## 2. నిబంధనల వర్తింపు

2.1 సిఐబి సేవల ఉపయోగం అనేది ఈ నిబంధనలు మరియు షరతులకు లోబడి నిర్వహించబడుతుంది. యాక్సిస్ బ్యాంక్ నిర్దేశించిన విధంగా వినియోగదారుకి వర్తించే ఇతర నిబంధనలు మరియు షరతులకు ఈ నిబంధనలు మరియు షరతులు అదనంగా ఉంటాయే తప్ప, వాటికి విరుద్ధంగా ఉండవు.

2.2 యాక్సిస్ బ్యాంక్ ఫిర్యాదు పరిష్కార విధానం నిబంధనలు మరియు షరతులు

2.3 యాక్సిస్ బ్యాంక్ బ్యాంక్ నిబద్ధత నియమావళి నిబంధనలు మరియు షరతులు

2.4 ప్రోడక్ట్ వివరాలు మరియు వినియోగదారు సపోర్ట్ కోసం మమ్మల్ని సంప్రదించండి

2.5 వినియోగదారు పరిహారం పాలసీ

## 3. సేవలు

3.1 ఈ నిబంధనలు మరియు షరతులు, వర్తించే చట్టాలు, మరియు యాక్సిస్ బ్యాంక్ వెబ్‌సైట్‌లో పేర్కొనబడే ఇతర నిబంధనలు మరియు షరతులకు లోబడి, వినియోగదారులకు యాక్సిస్ బ్యాంక్ సేవలు అందిస్తుంది. ఎప్పటికప్పుడు సేవలను సవరించడానికి, అప్‌గ్రేడ్ చేయడానికి మరియు/లేదా నిలిపివేయడానికి, లేదా విధానం, పద్ధతి మరియు పరిధిని సవరించడానికి హక్కును యాక్సిస్ బ్యాంక్ కలిగి ఉంటుంది మరియు సేవల్లో అలాంటి మార్పు గురించి వినియోగదారుకి తెలియజేయడానికి ప్రయత్నిస్తుంది. ఎలాంటి ముందస్తు నోటీసు అందించే అవసరం లేకుండానే మరియు దానికి సంబంధించి ఎలాంటి కారణం పేర్కొనకుండానే వినియోగదారుకి అందించిన అన్ని లేదా ఏవైనా సేవలను నిలిపివేయడానికి యాక్సిస్ బ్యాంక్ హక్కును కలిగి ఉంటుంది.

3.2 సేవలు లేదా వాటిలోని ఏదైనా భాగాన్ని పొందడానికి లేదా వాటిని పొందడం నిలిపివేయడానికి, నిర్దేశిత ఫార్మాట్‌లో యాక్సిస్ బ్యాంక్‌కు వినియోగదారు ప్రత్యేకంగా దరఖాస్తు చేసుకోవాలి మరియు ఈ ఉద్దేశం కోసం యాక్సిస్ బ్యాంక్ నిర్దేశించిన అదనపు నిబంధనలు మరియు షరతులకు మరియు వర్తించే చట్టాలకు వినియోగదారు లోబడి ఉండాలి.

3.3 వినియోగదారు అభ్యర్థన మేరకు, ఈ సేవలను ఇప్పటికే ఉన్న ఏవైనా ఇతర/కొత్త ఖాతాలకు యాక్సిస్ బ్యాంక్ పొడిగించవచ్చు మరియు అదనంగా ఆ సేవలను వినియోగదారు ఉపయోగించినప్పుడు ఈ నిబంధనలు మరియు షరతులు స్వయంచాలకంగా వర్తిస్తాయి.

3.4 సేవల్లో చేర్చబడిన మరియు బ్యాంక్ ద్వారా సేవలు అందించబడే సమయంలో అభివృద్ధి చేసిన/సృష్టించిన మేధో సంపత్తి హక్కులు పూర్తిగా బ్యాంకుకే చెందుతాయని మరియు బ్యాంక్ యాజమాన్యంలోనే ఉంటాయని వినియోగదారు దీని ద్వారా అంగీకరిస్తున్నారు మరియు ధృవీకరిస్తున్నారు. ఈ నిబంధనలు మరియు షరతులనేవి

మేధో సంపత్తి హక్కుల యాజమాన్యం లేదా వినియోగానికి సంబంధించి వినియోగదారుకి ఏ విధంగానూ ఎలాంటి హక్కు కల్పించవు

3.5 రిజిస్టర్డ్ యూజర్ ఐడి ఉపయోగించి ఇంటర్‌నెట్ బ్యాంకింగ్ సేవలను యాక్సెస్ చేయడానికి నిర్దేశిత ప్లాట్‌ఫామ్ ద్వారా వినియోగదారు/యూజర్ చివరిసారిగా లాగిన్ అయిన తేదీ నుండి వరుసగా 365 (మూడు వందల అరవై అయిదు) [క్యాలెండర్ రోజులు] పాటు కార్పొరేట్ ఇంటర్‌నెట్ బ్యాంకింగ్‌లోకి లాగిన్ కాకపోతే, ఆ వినియోగదారును/ యూజర్‌ను/ యూజర్ ఐడిని “నిద్రాణ యూజర్”గా యాక్సిస్ బ్యాంక్ వర్గీకరించవచ్చు/గుర్తించవచ్చు/ పేర్కొనవచ్చు. ఎవరైనా వినియోగదారు/యూజర్/యూజర్ ఐడిని 'నిద్రాణ యూజర్'గా వర్గీకరించడం/ గుర్తించడం/ పేర్కొనడం జరిగితే, అలాంటి నిద్రాణ యూజర్ ఐడిని కార్పొరేట్ ఇంటర్‌నెట్ బ్యాంకింగ్‌లో మళ్లీ యాక్టివేట్ చేయకుండా, సంబంధిత రిజిస్టర్డ్ యూజర్ ఐడి నుండి ఏ కార్పొరేట్ ఇంటర్‌నెట్ బ్యాంకింగ్ సేవలనూ వినియోగదారు/యూజర్ యాక్సెస్ చేయలేరు. నిద్రాణంగా ఉన్న యూజర్ ఐడిని మళ్లీ యాక్టివేట్ చేయడం కోసం, నిద్రాణంగా ఉన్న యూజర్ ఐడిని మళ్లీ యాక్టివేట్ చేయాల్సిందిగా అభ్యర్థిస్తూ సంబంధిత వినియోగదారు (అధీకృత సంతకం చేసే వ్యక్తి ద్వారా) / యూజర్ ఒక రాతపూర్వక సూచనను యాక్సిస్ బ్యాంక్‌కు అందించవచ్చు. రీయాక్టివేషన్ అభ్యర్థన స్వీకరించిన తర్వాత, యాక్సిస్ బ్యాంక్ తన పూర్తి విచక్షణ మేరకు, అలాంటి రీయాక్టివేషన్ అభ్యర్థనను ఆమోదించి, ఆ యూజర్ ఐడిని మళ్లీ యాక్టివేట్ చేయడం ద్వారా ఆ వినియోగదారు/యూజర్‌కి మళ్లీ దాని యాక్సెస్ మంజూరు చేయవచ్చు.

3.6 సింగిల్ పేమెంట్ కోసం అందించిన ఆథరైజేషన్ మ్యాట్రిక్స్ ఆధారంగా, ప్రస్తుత వినియోగదారులకు డిఫాల్ట్‌గా బల్క్ పేమెంట్ మరియు టిఎఫ్ కనెక్ట్ సేవలు అందించడం కోసం వినియోగదారు ఇందుమూలంగా బ్యాంకుకు అధికారం ఇస్తున్నారు. సేవలను ఈ విధంగా వినియోగదారు ఇంకా ఉపయోగించినప్పుడు, వర్తించే నిబంధనలు మరియు షరతులు యథాప్రకారం వర్తిస్తాయి.

3.7 యాక్సిస్‌బి చెల్లింపు బదిలీ సదుపాయం (నెఫ్ట్, ఆర్‌టిజిఎస్ మరియు ఐఎంపిఎస్) యొక్క అత్యున్నత నాణ్యత గురించి యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ (యాక్సిస్‌బి) ఎటువంటి గ్యారెంటీ, వారెంటీ ఇవ్వదు మరియు ఎటువంటి నివేదన చేయదు. పరామితులు నెరవేర్చితే పని చేస్తుందనే విశ్వాసం మేరకు, యాక్సిస్‌బి ద్వారా నిధులు బదిలీ చేయడానికి అందించబడే ఒక సదుపాయం ఇది. ఆదాయం కోల్పోవడం, వినియోగదారు ద్వారా చేయబడిన మరియు యాక్సిస్‌బి ద్వారా ప్రాసెస్ చేయబడిన ఏదైనా లావాదేవీ యొక్క వైఫల్యం కారణంగా వ్యాపారానికి అంతరాయం కలగడం, వినియోగదారు ఖాతాలకు సంబంధించి యాక్సిస్‌బి ద్వారా అందించబడిన లేదా వెల్లడించబడిన సమాచారం లేదా వినియోగదారునకు లేదా ఏదైనా ఇతర వ్యక్తికి కలిగిన ఏదైనా రకం లేదా స్వభావంలో ఉన్న ఏదైన నష్టం ఆధారంగా చేయబడిన ఏదైనా క్లెయిమ్‌తో సంబంధం లేకుండా మరియు ప్రత్యక్ష, పరోక్ష, అనుబంధ లేదా పర్యవసాన పరిహారాలకు యాక్సిస్‌బి జవాబుదారీగా ఉండదు మరియు ఏ విధంగానూ అటువంటి నష్టపరిహారాలకు బాధ్యత వహించదు అని వినియోగదారు అంగీకరిస్తున్నారు మరియు ఆమోదిస్తున్నారు.

అయితే, వినియోగదారు చేయదలచిన లావాదేవీలను తక్షణమే అమలు చేయడానికి మరియు ప్రాసెస్ చేయడానికి యాక్సిస్‌బి ప్రయత్నిస్తుంది, కానీ ఆపరేషనల్ సిస్టమ్‌ల వైఫల్యం లేదా ఏదైనా చట్టపరమైన ఆవశ్యకతతో సహా, ఏదైనా కారణంతో ప్రతిస్పందన లేకపోవడం లేదా ప్రతిస్పందనలో జాప్యం జరిగినట్లయితే బ్యాంక్ బాధ్యత వహించదు.

పైన ఏదైనా పేర్కొన్నప్పటికీ, యాక్సిస్‌బి బదిలీ సౌకర్యాన్ని (నెఫ్ట్, ఆర్‌టిజిఎస్ & ఐఎంపిఎస్) చట్టవిరుద్ధంగా లేదా అనుచితంగా ఉపయోగించినప్పుడు ఆర్థిక రుసుములు లేదా జరిమానాలు చెల్లించడానికి వినియోగదారు బాధ్యత వహించాల్సి ఉంటుంది. వీటిని యాక్సిస్‌బి తన ఏకైక అభీష్టానుసారం నిర్ణయించవచ్చు లేదా వినియోగదారుకి యాక్సిస్‌బి చెల్లింపు బదిలీ సౌకర్యం (నెఫ్ట్, ఆర్‌టిజిఎస్ & ఐఎంపిఎస్) నిలిపివేయడానికి ఇది దారితీయవచ్చు. యాక్సిస్‌బి మరియు దాని అధీన సంస్థలు మరియు అనుబంధ సంస్థల మీద ప్రారంభించబడిన ఏదైనా దావా, చర్యలు లేదా దాని ఫలితంగా వాటికి కలిగే ఏదైనా నష్టం, ఖర్చు లేదా డ్యామేజీకి పూర్తిస్థాయిలో నష్టపరిహారం చెల్లించడానికి మరియు హాని కలగకుండా చూడడానికి వినియోగదారు ఇందుమూలంగా అంగీకరిస్తున్నారు.

ఫిషింగ్ మరియు/లేదా హ్యాకింగ్‌తో సహా ఏవైనా మార్గాల ద్వారా యాక్సిస్‌బి చెల్లింపు బదిలీ సదుపాయం (నెఫ్ట్, ఆర్‌టిజిఎస్ & ఐఎంపిఎస్) ఉపయోగించి అనధికార వ్యక్తులు రికార్డులు మరియు/ లేదా ఖాతాలు/ సమాచారాన్ని యాక్సెస్ చేయడం వల్ల కలిగే నష్టాలకు యాక్సిస్‌బి లేదా దాని అధీన సంస్థలు లేదా అనుబంధ సంస్థలు బాధ్యత వహించవు మరియు దాని ఫలితంగా తమపై ప్రారంభించబడిన ఏదైనా చర్య, దావా, విచారణ లేదా తమకు సంభవించిన ఏదైనా నష్టం, ఖర్చు లేదా డ్యామేజీ నుండి యాక్సిస్‌బి మరియు దాని అధీన సంస్థలు మరియు అనుబంధ సంస్థలకు వినియోగదారు దీని ద్వారా పూర్తి నష్టపూర్తిని చేస్తారు, వాటిని హానిరహితంగా ఉంచుతారు.
అనివార్య పరిస్థితుల కారణంగా లేదా యాక్సిస్‌బి నియంత్రణకు అతీతమైన మరేదైనా ఇతర కారణం వల్ల, యాక్సిస్‌బి చెల్లింపు బదిలీ సౌకర్యం (నెఫ్ట్, ఆర్‌టిజిఎస్ & ఐఎంపిఎస్) ఆశించిన విధంగా అందుబాటులో లేకపోతే, ఎట్టి పరిస్థితులలోనూ వినియోగదారుకు యాక్సిస్‌బి బాధ్యత వహించదు.
యాక్సిస్‌బి చెల్లింపు బదిలీ సదుపాయం (నెఫ్ట్, ఆర్‌టిజిఎస్ & ఐఎంపిఎస్) ఉపయోగించడం వల్ల ఉత్పన్నమయ్యే లావాదేవీల ద్వారా ఉత్పత్తి చేయబడిన యాక్సిస్‌బి సంబంధిత అన్ని రికార్డులు (ఎలక్ట్రానిక్‌తో సహా), లావాదేవీ నమోదు చేయబడిన సమయంతో సహా, లావాదేవీ వాస్తవికత మరియు ఖచ్చితత్వానికి నిశ్చయాత్మక రుజువుగా ఉంటాయి. ఇరు పక్షాల రక్షణ కోసం, మరియు అపార్థాలను సరిదిద్దే సాధనంగా, వినియోగదారు మరియు యాక్సిస్‌బి ఉద్యోగులు లేదా ఏజెంట్ల మధ్య జరిగే ఏవైనా టెలిఫోన్ సంభాషణలను (ఏవైనా ఉంటే) మరియు యాక్సిస్‌బికి వినియోగదారు అందించే ఏవైనా సూచనలను తన విచక్షణ మేరకు, మరియు వినియోగదారుకు ఎటువంటి ముందస్తు నోటీసు ఇవ్వకుండానే యాక్సిస్‌బి పర్యవేక్షిస్తుంది మరియు రికార్డ్ చేస్తుందని వినియోగదారు అర్థం చేసుకున్నారు, అంగీకరిస్తున్నారు మరియు అధికారం ఇస్తున్నారు.
విక్రయ యోగ్యత, నిర్దిష్ట ఉద్దేశం కోసం ఉపయుక్తత, డేటా ఖచ్చితత్వం మరియు సంపూర్ణత యొక్క సూచిత వారెంటీలు, మరియు యాక్సిస్ బ్యాంక్ చెల్లింపు బదిలీ సదుపాయం (నెఫ్ట్, ఆర్‌టిజిఎస్ మరియు ఐఎంపిఎస్) కు సంబంధించి ఉల్లంఘన జరగకుండా ఉండడానికి వారెంటీలు సహా కానీ వీటికే పరిమితం కాకుండా స్పష్టమైన లేదా సూచితమైన లేదా చట్టబద్ధమైన ఏదైనా రకమైన అన్ని వారంటీలను యాక్సిస్ బ్యాంక్ స్పష్టంగా నిరాకరిస్తుంది.

## 4. నిబంధనలు మరియు షరతులకు సవరణ

4.1. ఈ నిబంధనలు మరియు షరతుల్లో ఇతరత్రా ఏదైనా ఉన్నప్పటికీ, సేవలను అప్‌గ్రేడ్ చేయాలని లేదా సవరించాలని లేదా వినియోగదారులకు కొత్త సేవలను అందించాలని యాక్సిస్ బ్యాంక్ నిర్ణయించినప్పుడు, అలాంటి అప్‌గ్రేడ్‌లు, సవరణలు మరియు కొత్త సేవలనేవి యాక్సిస్ బ్యాంక్ నిర్దేశించే నిబంధనలు మరియు షరతులకు లోబడి ఉంటాయి మరియు ఈ నిబంధనలు మరియు షరతుల్లో దేనినైనా, ఎప్పుడైనా, అవసరమైనప్పుడు యాక్సిస్ బ్యాంక్ సవరించవచ్చు లేదా అనుబంధాలను జోడించవచ్చు మరియు ఆ సవరణకు వినియోగదారు కట్టుబడి ఉండాలి. అలాంటి మార్పుల గురించి వినియోగదారుకి తెలియజేయడానికి యాక్సిస్ బ్యాంక్ ప్రయత్నిస్తుంది. ఈ నిబంధనలు మరియు షరతుల్లో ఏవైనా మార్పులు చేస్తే, వినియోగదారుల కోసం వెబ్‌సైట్/సైట్‌లో అప్‌డేట్/అప్‌లోడ్ చేయబడతాయి. తద్వారా, ఆ విషయం వినియోగదారులకు తెలియజేసినట్టుగా భావించబడుతుంది.

## 5. భద్రతా విధానం

5.1. వినియోగదారు తన సొంత పూచీ మరియు తత్పరిణామాలు మీద ఆధారపడి, యాక్సిస్ బ్యాంక్ ఎప్పటికప్పుడు నిర్దేశించే భద్రతా విధానం అనుసరించడం ద్వారా సేవలను యాక్సెస్ చేయాలి, ఇందులో (i) యూజర్-ఐడి మరియు పాస్‌వర్డ్‌ల వాడకం (ii) కార్పొరేట్ ఇంటర్నెట్ బ్యాంకింగ్ సేవలు యాక్సెస్ చేయడానికి వన్ టచ్ పరికరాలు ఉపయోగించడం లాంటివి కూడా ఉంటాయి. అదనంగా, యాక్సిస్ బ్యాంక్‌కి అవసరం కాగల ఇతరత్రా భద్రతా విధానాలు మరియు ప్రామాణీకరణ మార్గాలు అనుసరించాల్సిందిగా వినియోగదారుకి యాక్సిస్ బ్యాంక్ సలహా ఇవ్వవచ్చు మరియు అలాంటి భద్రతా విధానానికి కట్టుబడి ఉండటానికి వినియోగదారు అంగీకరిస్తున్నారు.

5.2. వినియోగదారు ద్వారా అధికారం ఇవ్వబడిన వినియోగదారులు మరియు యూజర్లు అన్ని యూజర్ ఐడిలు మరియు పాస్‌వర్డ్‌లు, ఓటిపిలను గోప్యంగా మరియు సురక్షితంగా ఉంచాలి మరియు వాటిని యాక్సిస్ బ్యాంక్ ఉద్యోగులు, ప్రతినిధులు, విక్రేతలు, భాగస్వాములతో సహా, ఏ అనధికారిక వ్యక్తికి వెల్లడించకూడదు. వినియోగదారు లేదా యూజర్ పాస్‌వర్డ్‌ను ఏవైనా మూడవ పక్షాలకు వెల్లడించడం వల్ల వినియోగదారుకి ఏదైనా నష్టం జరిగితే, దానికి యాక్సిస్ బ్యాంక్ ఏ విధంగానూ బాధ్యత వహించదు.

5.3. బ్యాంకు అందించే తప్పనిసరి 2 ఫ్యాక్టర్ అథెంటికేషన్ (2ఎఫ్ఎ) ద్వారా వినియోగదారుకి కార్పొరేట్ ఇంటర్‌నెట్ బ్యాంకింగ్ ఛానెల్‌కు యాక్సెస్ ఇవ్వబడుతుంది. యాక్సిస్ బ్యాంక్ ఎస్ఎంఎస్, కాల్ ద్వారా, మొబైల్‌కి ఓటిపి, వన్ టచ్ పరికరాలు లేదా ఎప్పటికప్పుడు అందించే తన ఉత్పత్తులలో భాగంగా ఉన్న అలాంటి ఇతర మార్గాల ద్వారా 2ఎఫ్ఎ ను అందించవచ్చు.

- యాక్సిస్ మొబైల్-కార్పొరేట్ యాప్‌లో ఓటిపి జనరేట్ చేయడం ద్వారా, వెబ్ బ్రౌజర్‌లోకి వినియోగదారు లాగిన్ కావచ్చు లేదా లావాదేవీలు ఆమోదించవచ్చు. యాక్సిస్ మొబైల్-కార్పొరేట్ అప్లికేషన్‌లో రిజిస్టర్ చేసుకుని, ఎంపిన్ సెటప్ చేసి ఉంటే, మొబైల్ యాప్‌లో ఓటిపిని భారతదేశంలో లేదా అంతర్జాతీయంగా కూడా వినియోగదారు జనరేట్ చేయవచ్చు.

- బ్యాంకు నియంత్రణలో లేని అంశాలు అయిన వినియోగదారు మొబైల్ ఫోన్ నెట్‌వర్క్‌లో ఏదైనా సమస్య కారణంగా లేదా వినియోగదారు మొబైల్ ఫోన్ లేదా సిమ్ కార్డులో సమస్య కారణంగా లావాదేవీలో ఏదైనా వైఫల్యం సంభవిస్తే, దానికి బ్యాంకు బాధ్యత వహించదు.
- వినియోగదారు తన మొబైల్ ఫోన్ మరియు/లేదా సిమ్ కార్డ్ పోగొట్టుకుంటే లేదా అది దొంగతనానికి గురైతే, వినియోగదారు వెంటనే తన సర్వీస్ ప్రొవైడర్‌ని సంప్రదించి, తన మొబైల్ ఫోన్ మరియు/లేదా సిమ్ కార్డును డీ-రిజిస్టర్ చేయాలి లేదా బ్లాక్ చేయాలి. అటువంటి నష్టం లేదా దొంగతనం గురించి వినియోగదారు వెంటనే బ్యాంకుకు తెలియజేయాలి, ఆ తర్వాత, కార్పొరేట్ ఇంటర్‌నెట్ బ్యాంకింగ్‌లో యూజర్ యాక్సెస్‌ని బ్యాంక్ తక్షణమే నిలిపివేస్తుంది. కార్పొరేట్ ఇంటర్‌నెట్ బ్యాంకింగ్‌లో యాక్సెస్‌ను యాక్టివేట్ చేయడానికి యూజర్ రాతపూర్వకంగా లేదా ధృవీకరించిన ప్రక్రియ ద్వారా బ్యాంకుకు తెలియజేయాలి. అలాంటి నష్టం లేదా దొంగతనం జరిగినప్పుడు మొబైల్ ఫోన్ లేదా సిమ్ కార్డు యొక్క అనధికారిక ఉపయోగానికి బ్యాంకు బాధ్యత వహించదు. వినియోగదారు తన మొబైల్ ఫోన్‌ను, అందులోని డేటాను, పాస్‌వర్డ్‌లను మరియు దాని వినియోగాన్ని గోప్యంగా ఉంచాలి మరియు ఎట్టి పరిస్థితులలోనూ మరెవరితోనూ వాటిని పంచుకోకూడదు. మొబైల్ ఫోన్‌లోని డేటాను వినియోగదారు కాపీ చేయకూడదు లేదా దానికి నకిలీ సృష్టించకూడదు. అలాగే, బ్యాంకు అనుమతించిన లేదా అవసరమైన ప్రయోజనం కోసం తప్ప ఆ డేటాను సేవ్ చేయకూడదు.
- ప్రతి యూజర్‌కి సంబంధించిన 2ఎఫ్ఎ భద్రతకు తామే బాధ్యత వహించాలని వినియోగదారులు నిర్ధారించుకోవాలి.

5.4. ఇంటర్నెట్ బ్యాంకింగ్ ఛానెల్‌లో లావాదేవీలు మరియు అభ్యర్థనలను యాక్సెస్ చేసేటప్పుడు లేదా ఆమోదించేటప్పుడు వినియోగదారులు తప్పనిసరిగా ఈ 2 ఎఫ్ఎ ఉపయోగించాల్సి ఉంటుంది.

5.5. తమ మొబైల్ పరికరాలు లేదా వన్ టచ్ పరికరాలను (హార్డ్ టోకెన్ అని కూడా పిలుస్తారు) సురక్షితంగా సంరక్షించుకోవడానికి యూజర్లు బాధ్యత వహిస్తారు మరియు 2ఎఫ్ఎ ఉపయోగించి తమ సంస్థ సభ్యులు ఇచ్చే అన్ని సూచనలకు మరియు/లేదా నిర్వహించే లావాదేవీలకు కట్టుబడి ఉంటారు. భద్రతా విధానం ఉపయోగించి ఇచ్చిన అన్ని సూచనలను ప్రామాణికమైనవిగా భావించడానికి యాక్సిస్ బ్యాంక్ హక్కు కలిగి ఉంటుంది.

5.6. యూజర్ యొక్క ఇంటర్నెట్ బ్యాంకింగ్ యాక్సెస్ దుర్వినియోగం నియంత్రించడానికి అవసరమైన నివారణ కోసం 2 ఎఫ్ఎ రాజీకి దారితీసే మొబైల్ పరికరాలకు జరిగే ఏదైనా నష్టం లేదా దొంగతనం లేదా ఎక్కడైనా పెట్టి మర్చిపోతే లేదా పాడైపోతే వెంటనే బ్యాంకుకు నివేదించాలి.

5.7. ఎప్పటికప్పుడు పరిశ్రమలో అందుబాటులో ఉన్న తగిన భద్రతా చర్యలను అవలంబించడానికి యాక్సిస్ బ్యాంక్ ప్రయత్నిస్తుంది. అయితే, ఇంటర్నెట్‌తో సహా ఉపయోగించే సాంకేతికతతో పాటు పబ్లిక్ / భాగస్వామ్య సదుపాయాల వినియోగం అనేది దుర్వినియోగం, హ్యాకింగ్, వైరస్, హానికర, విధ్వంసకర లేదా కోడ్‌ను పాడు చేయడం, సేవలను ప్రభావితం చేసే ప్రోగ్రామ్ లేదా మాక్రో లాంటి అనేక రిస్కులకు గురయ్యే అవకాశం ఉంది అని వినియోగదారు అంగీకరిస్తున్నారు. అలాంటి రిస్కుల కారణంగా సూచనల ప్రాసెసింగ్, రిపోర్టింగ్ మరియు/లేదా రసీదు జనరేట్ చేయడంలో ఏదైనా నష్టం, జాప్యం లేదా వైఫల్యాలకు యాక్సిస్ బ్యాంక్ బాధ్యత వహించదు.

5.8. యాక్సిస్ బ్యాంక్ భద్రతా విధానం ప్రకారం, ప్రతి 90 రోజుల తర్వాత కార్పొరేట్ ఇంటర్‌నెట్ బ్యాంకింగ్ ప్లాట్‌ఫామ్‌లో వినియోగదారు తన పాస్‌వర్డ్‌ను తప్పనిసరిగా అప్‌డేట్ చేయాలి. దీని కోసం, యూజర్లు లాగిన్ అయ్యే సమయంలో, వారి లాగిన్ పాస్‌వర్డ్ మార్చుకోవాల్సిందిగా 85వ రోజు నుండి 90వ రోజు వరకు (ఒక ముందస్తు-సమాచారం) వారికి సూచించబడుతుంది.

- లాగిన్ కావడం కొనసాగించడానికి 91వ రోజు మరియు 180వ రోజు మధ్య యూజర్లు తప్పనిసరిగా పాస్‌వర్డ్‌ను రీసెట్ చేయాలి.
- 180 రోజుల్లో యూజర్లు పాస్‌వర్డ్‌ను మార్చకపోతే, లాగిన్ యాక్సెస్ తాత్కాలికంగా నిలిపివేయబడుతుంది. అటుపై, కార్పొరేట్ ఇంటర్‌నెట్ బ్యాంకింగ్ సేవలను మళ్లీ యాక్టివేట్ చేయడానికి ఆర్ఎం/శాఖను వినియోగదారు సంప్రదించాలి.

## 6. సూచనలు

6.1. వినియోగదారు నుండి యాక్సిస్ బ్యాంక్‌కి అందిన సూచనలన్నీ పనిదినాల్లోని బ్యాంకింగ్ వేళల్లో మాత్రమే ప్రాసెస్ చేయబడతాయి. ఈ నిబంధనలు మరియు షరతుల్లో పేర్కొన్న పద్ధతిలో, కింద సూచించిన భద్రతా విధానం ఉపయోగించి ఒక సూచనను పంపినప్పుడు మాత్రమే, యాక్సిస్ బ్యాంక్ దానిని అంగీకరిస్తుంది. యాక్సిస్ బ్యాంక్ తన పూర్తి విచక్షణ మేరకు, ఎలాంటి బాధ్యత లేకుండానే, ఒక సూచన సంబంధిత ప్రామాణికతను నిర్ధారించడానికి తదుపరి తనిఖీలు చేయవచ్చు.

6.2. యాక్సిస్ బ్యాంక్‌కు అందించిన సూచనల ఖచ్చితత్వం మరియు ప్రామాణికతకు వినియోగదారే పూర్తి బాధ్యత వహిస్తారు మరియు వారి ద్వారా అధికారం పొందిన ఎవరైనా వినియోగదారు అందించిన అన్ని సూచనలకు మరియు/ లేదా నిర్వహించిన లావాదేవీలకు వారు కట్టుబడి ఉంటారు. వినియోగదారు ఇచ్చిన అన్ని సూచనల మీద ఆధారపడేందుకు మరియు ఆ సూచనల ప్రకారం వ్యవహరించడానికి యాక్సిస్ బ్యాంక్ హక్కు కలిగి ఉంటుంది. ఏదైనా సమాచారం మరియు/ లేదా సూచనల్లో ఏదైనా తప్పు ఉంటే, దాని పర్యవసానంగా తప్పు బదిలీలు జరగవచ్చని వినియోగదారు అంగీకరిస్తున్నారు. అలాంటి సూచనలన్నీ అంతిమంగా ఉంటాయి మరియు వినియోగదారు వాటికి కట్టుబడి ఉండాలి. యాక్సిస్ బ్యాంక్‌కు ఇచ్చిన అసలు సూచనలకు సంబంధించి ఏదైనా వివాదం తలెత్తితే, యాక్సిస్ బ్యాంక్ రికార్డులే అంతిమమైనవిగా పరిగణించబడతాయి మరియు వినియోగదారు వాటికి కట్టుబడి ఉండాలి.

6.3. తదుపరి సూచనల ద్వారా ఒక సూచనను వినియోగదారు రద్దు చేసే వరకు లేదా యాక్సిస్ బ్యాంక్ దానిని అమలుపరిచే వరకు అది అమలులో ఉంటుంది. ఏదైనా సమాచార మార్పిడి కోసం యాక్సిస్ బ్యాంక్‌కు అందించిన సమాచారంలో ఏదైనా లోపాన్ని వినియోగదారు గమనిస్తే, వారు వెంటనే యాక్సిస్ బ్యాంక్‌కు తెలియజేయాలి మరియు యాక్సిస్ బ్యాంక్ సాధ్యమైనంత వరకు "సముచిత ప్రయత్నాల" ప్రాతిపదికన ఆ లోపాన్ని సరిదిద్దడానికి ప్రయత్నిస్తుంది. వేరొక వ్యక్తి చేసిన పొరపాటు కారణంగా, వినియోగదారు ఖాతాలోకి తప్పుగా క్రెడిట్ అయితే, ఆ తప్పుగా జమ అయిన మొత్తాన్ని ఏ సమయంలోనైనా వెనక్కి పంపడానికి యాక్సిస్ బ్యాంక్‌కి వినియోగదారు అధికారం ఇస్తున్నారు. తత్ఫలితంగా పొందిన ఏదైనా అన్యాయమైన లేదా

అనుచితమైన లాభం కోసం యాక్సిస్ బ్యాంక్‌కి వినియోగదారు బాధ్యత వహించాలి మరియు బాధ్యత వహించేందుకు సిద్ధంగా ఉండాలి.

6.4. యాక్సిస్ బ్యాంక్ ఈ విధంగా అభిప్రాయానికి వస్తే: (i) తమకు అందిన సూచన వినియోగదారు ద్వారా అధీకృతం చేయబడలేదని; లేదా (ii) విరుద్ధంగా, అసంబద్ధంగా, అస్పష్టంగా, అసంపూర్ణంగా, లోపం కలిగి ఉంది, ఏదైనా చట్టం లేదా విధానానికి విరుద్ధంగా ఉంది అని లేదా (iii) చట్టవిరుద్ధ లావాదేవీ నిర్వహించడం కోసం ఆ సూచన జారీ చేయబడిందని యాక్సిస్ బ్యాంక్ విశ్వసించేలా ఒక కారణం ఉందని; లేదా (iv) ఆ సూచనతో పాటు ఏదైనా ప్రత్యేక పరిస్థితులు గురించిన నోటీసు జతచేయబడి ఉంటే, (v) ఖాతాలో తగినన్ని నిధులు లేకపోతే లేదా ఉపయోగించగలిగే నిధులు అందుబాటులో లేకపోతే; అలాంటి ఏదైనా సూచన మీద చర్య తీసుకునే (అలా చేయవలసిన కట్టుబాటు లేదు) ముందు వినియోగదారు నుండి యాక్సిస్ బ్యాంక్ వివరణ కోరవచ్చు లేదా తనకు సముచితమని భావించే పద్ధతిలో అలాంటి ఏదైనా సూచన మీద చర్య తీసుకోవచ్చు లేదా చర్య తీసుకోవడానికి నిరాకరించవచ్చు. పై పరిస్థితుల్లో ఏవైనా సూచనలను అమలు చేయడం లేదా అమలు చేయడానికి నిరాకరించడం వల్ల గానీ, లేదా ఏవైనా సూచనలను అమలు చేయడంలో జాప్యం జరగడం వల్ల గానీ వినియోగదారునికి లేదా ఏదైనా మూడవ పక్షానికి కలిగే నష్టానికి యాక్సిస్ బ్యాంక్ బాధ్యత వహించదు.

6.5. ఏ కారణం చేతనైనా, దాని సహేతుకమైన నియంత్రణకు మించిన పరిస్థితుల వల్ల గానీ, ఏదైనా చట్టపరమైన ఆవశ్యకత వల్ల గానీ లేదా ఏదైనా మూడవ పక్షం, విక్రేత మరియు/ లేదా భాగస్వామి సంబంధిత ఏదైనా లోపం వల్ల గానీ, సూచనలను అమలు చేయడంలో జరిగే ఏ జాప్యానికైనా యాక్సిస్ బ్యాంక్ బాధ్యత వహించదు.

6.6. అవసరమైన పత్రాలు సమర్పించే వరకు ఏదైనా సూచనను అమలు చేయడం సాధ్యం కాకపోతే, ఆ పత్రాలు అందే వరకు అలాంటి సూచన మీద యాక్సిస్ బ్యాంక్ చర్య తీసుకోవాల్సిన అవసరం ఉండదు.

6.7. నిధుల కొరత కారణంగా మరియు/లేదా ఏదైనా ప్రభుత్వ సంస్థ లేదా చట్టబద్ధమైన అధికారం నుండి అందిన ఏదైనా ఆదేశం, మార్గదర్శకం లేదా నిర్దేశం కారణంగా సూచనలు అమలు చేయడంలో విఫలం కావడం వల్ల తలెత్తే ఏవైనా పరిణామాలకు యాక్సిస్ బ్యాంక్ బాధ్యత వహించదు.

6.8. వినియోగదారు అందించిన సూచనల ప్రకారం, కార్పొరేట్ ఇంటర్నెట్ బ్యాంకింగ్ ఛానెల్‌లో లావాదేవీల ప్రాసెసింగ్ నియమాలు మరియు పరిమితులు సృష్టించబడతాయి. ఇంటర్నెట్ బ్యాంకింగ్‌లో లావాదేవీని ప్రారంభించడం మరియు ఆమోదించడం అనేది వినియోగదారు బాధ్యత మరియు సౌకర్యాన్ని దుర్వినియోగం చేయడం/అనధికారికంగా ఉపయోగించడం లేదా యాక్సెస్ వివరాలను యూజర్లు బహిర్గతం చేయడం వల్ల సంభవించే ఏవైనా ఊహించని పరిణామాలకు యాక్సిస్ బ్యాంక్ బాధ్యత వహించదు.

6.9. ఏదైనా విదేశీ కరెన్సీ లావాదేవీకి సంబంధించి వినియోగదారు చేసిన ఏదైనా సూచన విషయంలో, యాక్సిస్ బ్యాంక్ పేర్కొన్న మారకపు రేట్లు, ఏవైనా ఉంటే, (దాని వెబ్‌సైట్ ద్వారా లేదా ఇతరత్రా రూపంలో) తాత్కాలికమైనవిగా మాత్రమే ఉంటాయి మరియు మారకపు రేటులో భవిష్యత్తులో వచ్చే మార్పులకు అవి లోబడి ఉంటాయి. లావాదేవీ కోసం అమలు చేసే రేటు మాత్రమే అన్ని ఉద్దేశాలు మరియు లక్ష్యాల కోసం అంతిమ రేటుగా పరిగణించబడుతుంది. వినియోగదారు అందించే ఏవైనా సూచనలసేవి  నిబంధనలు, విదేశీ మారక నిర్వహణ చట్టం, 1999 కింద రూపొందించిన వివిధ నిబంధనలు, మరియు భారతీయ రిజర్వ్ బ్యాంక్

లేదా ఏదైనా ఇతర ప్రభుత్వ సంస్థ లేదా చట్టబద్ధమైన అధికార సంస్థ నిర్దేశించిన ఇతర నియమాలు మరియు నిబంధనలు సహా మరియు వీటికే పరిమితం కాకుండా వర్తించే చట్టంలోని నిబంధనలకు విరుద్ధంగా ఉండకూడదు.

**7. ఇంటర్నెట్ బ్యాంకింగ్ సేవల కోసం యాక్సిస్ బ్యాంక్‌కు అధికారం**

7.1. వినియోగదారు ఇచ్చిన సూచనల మేరకు ఇంటర్నెట్ బ్యాంకింగ్ సేవల ద్వారా చేసే బ్యాంకింగ్ లేదా ఇతర లావాదేవీలను నిర్వహించడానికి, తన సేవల కోసం నమోదు చేసుకున్న అన్ని ఖాతాలను యాక్సెస్ చేయడానికి యాక్సిస్ బ్యాంక్‌కి తిరుగులేని విధంగా మరియు బేషరతు అధికారాన్ని వినియోగదారు ఇస్తున్నారు.

**8. లావాదేవీ పరిమితులు**

8.1. యాక్సిస్ బ్యాంక్ దాని వివిధ సేవల కోసం, ఎప్పటికప్పుడు, గరిష్ట మరియు కనీస లావాదేవీ పరిమితులను పేర్కొనవచ్చు. యాక్సిస్ బ్యాంక్ విధించిన అలాంటి పరిమితులకు వినియోగదారు కట్టుబడి ఉండాలి.

**9. సమాచారంలో మార్పులు**

9.1. వినియోగదారు అందించిన సమాచారం లేదా పత్రాల్లో ఏవైనా మార్పులు ఉంటే, ఆ మార్పు జరిగిన తేదీ నుండి 30 రోజులు లోపు, యాక్సిస్ బ్యాంక్ నిర్దేశించిన పద్ధతిలో, వినియోగదారు తీర్మానాలతో పాటుగా ఆ విషయాన్ని యాక్సిస్ బ్యాంక్‌కి వినియోగదారు తెలియజేయాలి. తన యూజర్ల జాబితాను ఎప్పటికప్పుడు సవరించడానికి, జోడించడానికి మరియు/ లేదా తొలగించడానికి వినియోగదారు హక్కును కలిగి ఉంటారు. ఇందుకోసం యాక్సిస్ బ్యాంక్‌కి ఒక లేఖతో పాటు వినియోగదారు తీర్మానాలను సమర్పించాల్సి ఉంటుంది. అలాంటి ఏ మార్పు అయినా సరే, ఆ మార్పుల అమలు గురించి వినియోగదారుకు యాక్సిస్ బ్యాంక్ తెలియజేసిన తర్వాతే అమల్లోకి వస్తుంది మరియు అప్పటివరకు, ఆ సమయంలో యాక్సిస్ బ్యాంక్ వద్ద అందుబాటులో ఉన్న యూజర్ల జాబితాలో పేర్లు కలిగిన వినియోగదారు ప్రతినిధుల్లో ఎవరి నుండైనా వచ్చిన సూచనలను స్వీకరించి, అమలు చేయడాన్ని యాక్సిస్ బ్యాంక్ కొనసాగిస్తుంది.

**10. గోప్యత మరియు ప్రకటన**

10.1. వినియోగదారు సంబంధిత గోప్యమైన సమాచారాన్ని ఉపయోగించుకోవడానికి మరియు వినియోగదారుకి సంబంధించిన ఏదైనా సమాచారాన్ని యాక్సిస్ బ్యాంక్ శాఖలు, ఆధీన సంస్థలు, ప్రతినిధి కార్యాలయాలు,

అనుబంధ సంస్థలు, ఆడిటర్లు, విక్రేతలు, భాగస్వాములు మరియు ఏజెంట్లకు బదిలీ చేయడానికి వినియోగదారు ఇందుమూలంగా యాక్సిస్ బ్యాంక్‌కి అధికారం ఇస్తున్నారు, వినియోగదారుకి సేవలను అందించడానికి సంబంధించి గోప్యమైన ఉపయోగం కోసం అలాంటి ఏదైనా శాఖ, ఆధీన సంస్థ, ప్రతినిధి కార్యాలయం, అనుబంధ సంస్థ, విక్రేత, భాగస్వామి లేదా ఏజెంట్ ఏదైనా చట్టం, కోర్టు, నియంత్రణ లేదా చట్టపరమైన ప్రక్రియ ద్వారా అవసరమైన ఏదైనా సమాచారాన్ని బదిలీ చేయడానికి హక్కును కలిగి ఉంటారు అని కూడా వినియోగదారు అంగీకరిస్తున్నారు.

## 11. వారెంటీల డిస్‌క్లెయిమర్

11.1. ఇక్కడ మరియు నిబంధనలు మరియు షరతుల్లో హామీ ఇవ్వబడినవి తప్ప, ఇక్కడ అందించిన సేవలకు సంబంధించి మరే ఇతర స్పష్టమైన లేదా పరోక్ష వారంటీని యాక్సిస్ బ్యాంక్ అందించదు మరియు సిఐబి వ్యవస్థలు/ సేవలకు సంబంధించి నిరంతరాయ, దోష రహిత, సకాలంలో లేదా సురక్షితమైన పనితీరు, టైటిల్, సంతృప్తికర నాణ్యత, వ్యాపార యోగ్యత, ఒక నిర్దిష్ట ఉద్దేశం కోసం ఉపయుక్తత, డేటా ఖచ్చితత్వం మరియు పరిపూర్ణత మరియు ఇంటర్‌నెట్ బ్యాంకింగ్‌లో ఉల్లంఘన జరగకుండా ఉండటానికి లేదా యాక్సిస్ బ్యాంక్ నుండి వినియోగదారుకి వైరస్ రహితంగా సమాచారం ప్రసారం చేయడానికి సంబంధించిన ఏవైనా వారంటీలకు మాత్రమే పరిమితం కాకుండా, వాటితో సహా, స్పష్టమైన లేదా పరోక్ష లేదా చట్టబద్ధమైన అన్ని రకాల వారెంటీలను బ్యాంక్ స్పష్టంగా నిరాకరిస్తుంది.

## 12. సెట్-ఆఫ్ హక్కు

12.1. ఈ సదుపాయం కారణంగా లేదా దీనికి సంబంధించి తలెత్తే అన్ని బకాయిల మొత్తానికి, యాక్సిస్ బ్యాంక్‌లో ఖాతాదారుని పేరు మీద లేదా ఏదేని వ్యక్తి(ల)తో సంయుక్తంగా ఉన్న డిపాజిట్లు, నిధులు లేదా ఇతర ఆస్తుల మీద బ్యాంకర్ల తాకట్టు హక్కు మరియు సర్దుబాటు చేసుకునే హక్కు యాక్సిస్ బ్యాంక్‌కు ఉంటుంది.

## 13. నష్టపరిహారం

13.1. ఏ సమయంలోనైనా సేవలను అందించడం వల్ల లేదా వినియోగదారు నిర్లక్ష్యం/తప్పు/దుష్ప్రవర్తన కారణంగా లేదా ఇక్కడ నిర్దేశించిన నిబంధనలు మరియు షరతులను వినియోగదారు ఉల్లంఘించడం లేదా పాటించకపోవడం వల్ల లేదా ఏదైనా సేవలకు సంబంధించిన వర్తించే చట్టం మరియు చట్టబద్ధమైన మార్గదర్శకాలతో సహా, యాక్సిస్ బ్యాంక్ సదుద్దేశంతో చర్య తీసుకోవడం లేదా వినియోగదారు ఇచ్చిన ఏదైనా సూచనపై చర్య తీసుకోవడానికి నిరాకరించడం వల్ల యాక్సిస్ బ్యాంక్, దాని అధికారులు, డైరెక్టర్, ఏజెంట్లు, విక్రేతలు, భాగస్వాములు, అనుబంధ సంస్థలు, ఉద్యోగులు మరియు ప్రతినిధులకు సంభవించే అన్ని చర్యలు, క్లెయిమ్‌లు, డిమాండ్లు, ప్రొసీడింగ్‌లు, నష్టాలు, డ్యామేజీలు, ఖర్చులు, ఛార్జీలు మరియు వ్యయాల కోసం పరిహారం చెల్లించి, వారిని హానిరహితంగా ఉంచడానికి వినియోగదారు అంగీకరిస్తున్నారు.

13.2. వినియోగదారు సంబంధిత ఏదైనా చర్య లేదా లోపం కారణంగా ఏదైనా ప్రభుత్వ సంస్థ, నియంత్రణ సంస్థ లేదా మూడవ పక్షం ద్వారా యాక్సిస్ బ్యాంక్ మీద తీసుకున్న చర్యల పర్యవసానంగా లేదా దాని కారణంగా, యాక్సిస్ బ్యాంక్ ఎప్పుడైనా భరించాల్సి వచ్చే అన్ని చర్యలు, దావాలు, డిమాండ్లు, విచారణలు, నష్టాలు, నష్టపరిహారాలు, ఖర్చులు మరియు వ్యయాల నుండి యాక్సిస్ బ్యాంక్, దాని అధికారులు, డైరెక్టర్లు, ఏజెంట్లు, విక్రేతలు, భాగస్వాములు, అనుబంధ సంస్థలు, ఉద్యోగులు మరియు ప్రతినిధులకు నష్టపరిహారం చెల్లించి, వారికి ఎలాంటి హాని కలగకుండా రక్షిస్తానని వినియోగదారు అంగీకరిస్తున్నారు.

**14. ఇంటర్నెట్ బ్యాంకింగ్ రికార్డులు మరియు లావాదేవీ నిబంధనలు**

14.1. వినియోగదారు నుండి ధృవీకరణ కోసం ఆన్‌లైన్ / ఆఫ్‌లైన్ పద్ధతిలో వినియోగదారు కోసం ఖాతా స్టేట్‌మెంట్‌ను యాక్సిస్ బ్యాంక్ జారీ చేస్తుంది. లావాదేవీ జరిగిన తేదీ నుండి 7 (ఏడు) రోజుల వ్యవధి లోగా, సూచనను అమలు చేయడంలో ఏదైనా వ్యత్యాసం ఉంటే, వినియోగదారు దాని గురించి యాక్సిస్ బ్యాంక్‌కు తెలియజేయాలి. పైన పేర్కొన్న వ్యవధి లోపల వ్యత్యాసం గురించి నివేదించడంలో విఫలమైతే సూచనను అమలు చేయడంలో ఉన్న ఖచ్చితత్వం గురించి లేదా తన ఖాతా నుండి డెబిట్ చేయబడిన మొత్తం గురించి అభ్యంతరం చెప్పే హక్కు తనకు ఉండదని వినియోగదారు అంగీకరిస్తున్నారు.

14.2. ఈ సూచనల నుండి ఉత్పన్నమయ్యే లావాదేవీలను నమోదుచేసే యాక్సిస్ బ్యాంక్ రికార్డులన్నీ, ఆ లావాదేవీ నమోదు చేసిన సమయంతో సహా, యాక్సిస్ బ్యాంక్ అందుకున్న ఆ సూచనల వాస్తవికత మరియు ఖచ్చితత్వం మరియు తత్ఫలిత లావాదేవీ కోసం నిశ్చయాత్మక రుజువుగా ఉంటాయి.

14.3. యాక్సిస్ బ్యాంక్ రికార్డులనేవి అసలైనవి కావు, రాతపూర్వకమైనవి కావు లేదా అవి కంప్యూటర్ ద్వారా ఉత్పత్తి చేయబడ్డాయి అని పేర్కొంటూ, ఏదైనా చట్టపరమైన చర్యల్లో వాటిని సాక్ష్యంగా స్వీకరించడానికి అభ్యంతరం చెప్పకూడదని వినియోగదారు అంగీకరిస్తున్నారు.

14.4. వినియోగదారు నుండి పొందిన మొత్తం సమాచారాన్ని ఏదైనా సమర్థ న్యాయస్థానం లేదా న్యాయ లేదా పాక్షిక-న్యాయ అధికార సంస్థ లేదా ట్రిబ్యునల్ లేదా ఏదైనా ఇతర చట్టబద్ధమైన లేదా ప్రభుత్వ అధికార సంస్థ ముందు వినియోగదారుకి వ్యతిరేక సాక్ష్యంగా ఉపయోగించుకోవడానికి యాక్సిస్ బ్యాంక్‌కి అనుమతి ఉంది.

14.5. వర్తక పోర్టల్ సేవల్లో లావాదేవీ ప్రారంభమైన తేదీ నుండి రెండు పని దినాల లోపు, అన్ని అసలు పత్రాలను వర్తించే స్టాంపింగ్‌తో సహా (అవసరమైన చోట) సంబంధిత శాఖకు క్లయింట్ సమర్పించాలి.

**15. ముగింపు**

15.1. ఈ ఉప నిబంధన 15కు లోబడి, నిబంధనలు మరియు షరతులను వినియోగదారు ఉల్లంఘించిన కారణంగా లేదా వినియోగదారుని మరణం, దివాలా లేదా చట్టపరమైన అర్హత లేకపోవడం గురించి తెలిసిన సందర్భాల్లో మినహా, ఏ సమయంలోనైనా 30 రోజుల ముందస్తు నోటీసుతో అన్ని సేవలను లేదా వాటిలో దేనినైనా నిలిపివేసే హక్కు యాక్సిస్ బ్యాంక్ కలిగి ఉంటుంది.

15.2. వినియోగదారు సంబంధిత ఖాతాల మూసివేత అనేది సేవను రద్దు చేస్తుంది.

15.3. ఈ విషయంలో అవతలి పక్షానికి 30 రోజుల ముందుగానే నోటీసు ఇవ్వడం ద్వారా ఇక్కడ అందించిన సేవలను రద్దు చేయడానికి వినియోగదారు హక్కును కలిగి ఉంటారు.

15.4. ఈ సేవల రద్దు లేదా నిలిపివేత కారణంగా సంభవించే ఏవైనా నష్టాలు, దావాలు, ఖర్చుల కోసం యాక్సిస్ బ్యాంక్ బాధ్యత వహించదు.

**16. అనివార్య సంఘటన**

16.1. ఒక అనివార్య సంఘటన కారణంగా, ఈ నిబంధనలు మరియు షరతుల ప్రకారం తన బాధ్యతల్లో దేనినైనా నిర్వర్తించడంలో వైఫల్యం ఏర్పడితే, దానికి యాక్సిస్ బ్యాంక్ బాధ్యత వహించదు మరియు అలాంటి సందర్భంలో, ఆ అనివార్య సంఘటన కొనసాగినంత కాలం దాని బాధ్యతలు తాత్కాలికంగా నిలిపివేయబడతాయి (అయితే, సౌలభ్యం ఉన్నప్పటికీ, చెల్లించాల్సిన అసలు మొత్తం మీద వడ్డీ పోగుపడడాన్ని ఇది నిరోధించదు). "అనివార్య సంఘటన" అంటే, యాక్సిస్ బ్యాంక్ నియంత్రణకు మించిన ఏదైనా కారణం వల్ల జరిగే ఏదైనా సంఘటన అని అర్థం. నెట్‌వర్క్ వైఫల్యం, కంప్యూటర్ సిస్టమ్‌లలో లోపాలు, నిల్వ పరికరాల్లో ప్రకృతి వైపరీత్యాలు, చట్టపరమైన పరిమితులు లేదా మరేదైనా కారణం లాంటి వాటికే పరిమితం కాకుండా, ఇతర అంశాలు కూడా ఇందులో ఉండవచ్చు.

**17. ఛార్జీలు**

17.1. ఇందుమూలంగా, యాక్సిస్ బ్యాంక్ ఎప్పటికప్పుడు నిర్దేశించే సేవలకు వర్తించే అన్ని ఛార్జీలను (ఇందులో వస్తు మరియు సేవల పన్ను (జిఎస్‌టి)తో సహా వర్తించే అన్ని పన్నులు మినహాయించబడతాయి మరియు వాటిని వినియోగదారు/ఖాతాదారు మాత్రమే భరించాల్సి ఉంటుంది) లేదా సేవలను పొందడం కోసం ఎప్పటికప్పుడు అంగీకరించిన మరియు యాక్సిస్ బ్యాంక్ సముచితంగా భావించే విధంగా వెబ్‌సైట్ ద్వారా లేదా మరేదైనా ఇతర మాధ్యమం ద్వారా వినియోగదారుకి తెలియజేసిన రేట్లు/ఛార్జీలను భరించడానికి వినియోగదారు అంగీకరిస్తున్నారు. అలాంటి ఛార్జీలను వినియోగదారు ఖాతాల నుండి డెబిట్ చేయడానికి యాక్సిస్ బ్యాంక్‌కు అధికారం ఉంది.

17.2. ఇందుమూలంగా, క్రింది విధంగా బ్యాంక్ అంగీకరిస్తుంది మరియు హామీ ఇస్తుంది

(i) వినియోగదారు తన జిఎస్‌టిఐఎన్ అందించి ఉంటే, బ్యాంకు జారీ చేసే ఇన్‌వాయిస్ (ఏదైనా ఉంటే) మీద ఆ నంబర్ తప్పనిసరిగా ఉండాలి;

(ii) వినియోగదారు చేసిన సరఫరాకు సంబంధించిన ఇన్‌వాయిస్‌ల వివరాలను (ఏవైనా ఉంటే) నిర్దేశిత ఫారంలో జిఎస్‌టిఎన్ కామన్ పోర్టల్‌లో బ్యాంకు అప్‌లోడ్ చేస్తుంది; మరియు

(iii) వినియోగదారుకి అందించిన సేవ మీద వర్తించే జిఎస్‌టిని బ్యాంక్ చెల్లిస్తుంది మరియు జిఎస్‌టి చట్టాల ప్రకారం నిర్దేశించిన చట్టబద్ధమైన కాలపరిమితి లోపల జిఎస్‌టి రిటర్న్‌లు దాఖలు చేస్తుంది.

17.3. వసూలు చేయబడే సర్వీస్ ఛార్జీలు మరియు ఫీజుల వివరాలు

**18. యూజర్ బాధ్యత**

ఈ క్రింద పేర్కొన్న విధంగా యూజర్ నిబంధనలను ఉల్లంఘిస్తే లేదా కింది నిర్లక్ష్యపు చర్యల ద్వారా నష్టానికి దోహదపడితే లేదా నష్టాన్ని కలిగిస్తే యాక్సిస్ బ్యాంక్ ఇంటర్నెట్ బ్యాంకింగ్ ఖాతాల్లో అనధికార లావాదేవీల వల్ల ఎదురయ్యే ఏదైనా నష్టానికి వినియోగదారు మాత్రమే బాధ్యత వహించాలి:

- యాక్సిస్ బ్యాంక్ ఇంటర్నెట్ బ్యాంకింగ్ పాస్‌వర్డ్‌కి సంబంధించి రాతపూర్వక లేదా ఎలక్ట్రానిక్ రికార్డు నిర్వహించడం
- యాక్సిస్ బ్యాంక్ ఇంటర్నెట్ బ్యాంకింగ్ పాస్‌వర్డ్‌ను మైనర్‌తో సహా, బ్యాంక్ సిబ్బంది లాంటి ఎవరికైనా బహిర్గతం చేయకుండా నిరోధించడానికి అన్ని సహేతుకమైన చర్యలు తీసుకోవడంలో విఫలమవడం మరియు/లేదా సముచిత సమయం లోపు అలాంటి వెల్లడి గురించి బ్యాంకుకు తెలియజేయడంలో విఫలం కావడం.
- యాక్సిస్ బ్యాంక్ ఇంటర్నెట్ బ్యాంకింగ్ ఖాతా యొక్క అనధికారిక యాక్సెస్ లేదా తప్పుడు లావాదేవీలు గురించి బ్యాంకుకు సహేతుకమైన సమయంలో తెలియజేయకపోవడం.
- ప్రకృతి వైపరీత్యాలు, వరదలు, అగ్నిప్రమాదాలు మరియు ఇతర ప్రకృతి విపత్తులు, చట్టపరమైన అడ్డంకులు, టెలికమ్యూనికేషన్ నెట్‌వర్క్ లేదా ఇంటర్నెట్ లేదా నెట్‌వర్క్ వైఫల్యంలో లోపాలు, విద్యుత్ అంతరాయం లేదా యుపిఎస్ బ్రేక్‌డౌన్, సాఫ్ట్‌వేర్ లేదా హార్డ్‌వేర్ వైఫల్యం మరియు/లేదా లోపం లేదా బ్యాంక్ సంబంధిత సహేతుకమైన నియంత్రణకు మించిన ఏదైనా ఇతర కారణాలు సహా మరియు వీటికే పరిమితం కాని కారణాల వల్ల యాక్సిస్ బ్యాంక్ ఇంటర్నెట్ బ్యాంకింగ్‌కి యాక్సెస్ అనేది అవసరమైన విధంగా అందుబాటులో లేనప్పుడు బ్యాంక్ ఎట్టి పరిస్థితుల్లోనూ దానికి బాధ్యత వహించదు. అంతర్జాతీయంగా ఆమోదించిన 'సైబర్ సంబంధిత నేరం' నిర్వచనాల పరిధిలోకి వచ్చే విధంగా వినియోగదారు కాకుండా మరే ఇతర వ్యక్తి ఖాతాను హ్యాక్ చేయడం వల్ల సంభవించే నష్టం లేదా డ్యామేజీకి బ్యాంకు ఏ విధంగానూ బాధ్యత వహించదు. ఏ పరిస్థితుల్లోనైనా ప్రత్యక్షంగా, పరోక్షంగా, ఆనుషంగికంగా లేదా పర్యవసానంగా సంభవించే ఎలాంటి నష్టాలకైనా బ్యాంకు బాధ్యత వహించదు. అలాగే, ఏదైనా ఆదాయం, పెట్టుబడి, ఉత్పత్తి, ప్రతిష్ట, లాభం కోల్పోవడం, వ్యాపార అంతరాయం లేదా మరే ఇతర రకమైన నష్టం మీద దావా ఉన్నప్పటికీ, మరియు ఆ నష్టం వినియోగదారునికి లేదా మరే ఇతర వ్యక్తికి సంభవించినప్పటికీ, బ్యాంకు దానికి బాధ్యత వహించదు.

**19. ఎంఐఎస్/నివేదికలు**

19.1. ఈ సదుపాయం/సదుపాయాలు/సేవలకు సంబంధించిన డేటా, స్టేట్‌మెంట్‌లు మరియు నివేదికలతో సహా సమాచారాన్ని బ్యాంక్ తన స్వంత అభీష్టానుసారం క్లయింట్‌కు ఈ విధంగా అందించవచ్చు (a) క్లయింట్ పేర్కొన్న చిరునామాకు ఎలక్ట్రానిక్ మెయిల్ ద్వారా లేదా (b) ఎస్ఎంఎస్ సహా ఏదైనా ఇతర ఎలక్ట్రానిక్ పద్ధతి ద్వారా. అలాంటి సమాచారం గోప్యమైన స్వభావం కలిగి ఉంటుందని మరియు అలాంటి ప్రసారం సమయంలో ఎవరైనా సమాచారాన్ని అడ్డగించవచ్చు, చదవవచ్చు, సవరించవచ్చు లేదా మార్చవచ్చు మరియు ఇంటర్నెట్ కమ్యూనికేషన్లు సకాలంలో, సురక్షితంగా, లోపం లేదా వైరస్ రహితంగా ఉంటాయని హామీ ఇవ్వడం సాధ్యం కాదని క్లయింట్ గుర్తిస్తున్నారు. ఏదైనా జాప్యాలు, లోపాలు లేదా తొలగింపులకు బ్యాంక్ బాధ్యత వహించదు మరియు ఇంటర్నెట్ ద్వారా పంపిన అలాంటి సమాచారం వల్ల కలిగే ఏవైనా ప్రత్యక్ష, పరోక్ష లేదా పర్యవసాన

నష్టాల కోసం, అవి బ్యాంక్ లేదా ఇతర థర్డ్ పార్టీల వల్ల సంభవించినా, బ్యాంక్ ఎలాంటి బాధ్యత వహించదు.

**20. బదిలీ చేయలేరు మరియు అసైన్ చేయలేరు**

20.1. వినియోగదారుకు అందించబడిన సేవలు ఏ పరిస్థితులలోనూ బదిలీ చేయడం సాధ్యం కాదు మరియు వాటిని వినియోగదారు మాత్రమే ఉపయోగించాలి. వినియోగదారు తన హక్కులను మరియు/లేదా బాధ్యతలను, సేవలకు సంబంధించి లేదా వాటిలోని ఏదైనా భాగాన్ని మరే ఇతర వ్యక్తికి బదిలీ చేయరాదు. సేవలకు సంబంధించి తన బాధ్యతల్లో దేనినైనా నెరవేర్చడానికి యాక్సిస్ బ్యాంక్ సబ్‌కాంట్రాక్టు ఇవ్వవచ్చు మరియు ఏజెంట్లను నియమించుకోవచ్చు.

**21. పాలక చట్టం మరియు అధికార పరిధి**

21.1. ఈ సేవల నిర్మాణం, చెల్లుబాటు మరియు పనితీరుతో పాటు ఈ నిబంధనలు మరియు షరతులు అన్ని విధాలుగా భారతదేశ చట్టాల ద్వారా నియంత్రించబడతాయి. దీని ప్రకారం, ముంబైలోని కోర్టుల నాన్-ఎక్స్‌క్లూజివ్ అధికార పరిధికి పక్షాలు లోబడి ఉంటాయి. యాక్సిస్ బ్యాంక్ వినియోగదారు ఇంటర్నెట్ బ్యాంకింగ్ సేవలలోకి లాగిన్ చేయడం ద్వారా లేదా యాక్సెస్ చేయడం ద్వారా లేదా ఉపయోగించడం ద్వారా, పైన పేర్కొన్న నిబంధనలు మరియు షరతుల గురించి తన పరిజ్ఞానాన్ని మరియు అంగీకారాన్ని వినియోగదారు ప్రదర్శించాలి. పైన పేర్కొన్న నిబంధనలు లేదా షరతులతో వినియోగదారు ఏకీభవించకపోతే, వెబ్‌సైట్‌లోకి లాగిన్ కావడంతో సహా, మరే ఇతర పద్ధతిలోనూ యాక్సిస్ బ్యాంక్ వినియోగదారు ఇంటర్‌నెట్ బ్యాంకింగ్ సేవలను వినియోగదారు ఉపయోగించకూడదు లేదా ఉపయోగించడానికి ప్రయత్నించకూడదు.

**22. రిస్కులు**

యాక్సిస్ బ్యాంక్ ఇంటర్నెట్ బ్యాంకింగ్ అప్లికేషన్‌ను ఉపయోగించడం ద్వారా, డిజిటల్ మరియు ఇంటర్నెట్ బ్యాంకింగ్ సేవలతో ముడిపడి ఉన్న స్వాభావిక నష్టాలను వినియోగదారు గుర్తిస్తారు మరియు అర్థం చేసుకుంటారు. యాక్సిస్ బ్యాంక్ పటిష్టమైన భద్రతా చర్యలను అందించడానికి ప్రయత్నిస్తున్నప్పటికీ, దాని నియంత్రణకు అతీతమైన కారణాల వల్ల సంపూర్ణ భద్రతకు బ్యాంక్ హామీ ఇవ్వలేదని వినియోగదారు అంగీకరిస్తున్నారు. క్రింది సంభావ్య ప్రమాదాలను వినియోగదారు స్పష్టంగా అంగీకరిస్తున్నారు మరియు గుర్తిస్తున్నారు:

- **అనధికారిక యాక్సెస్:** పిన్, పాస్‌వర్డ్‌లు లేదా పరికర భద్రతా సెట్టింగ్‌లతో సహా వినియోగదారు క్రెడెన్షియల్స్ బహిర్గతం అయితే అనధికారిక యాక్సెస్ జరగవచ్చు. ఈ క్రెడెన్షియల్స్ గోప్యతను నిర్వహించడం వారి ఏకైక బాధ్యతగా ఉంటుందని వినియోగదారు అంగీకరిస్తున్నారు.
- **సైబర్-దాడులు:** ఇంటర్నెట్ బ్యాంకింగ్ సేవలనేవి హ్యాకింగ్, మాల్వేర్, రాన్సమ్‌వేర్ మరియు వైరస్‌లతో సహా సైబర్ బెదిరింపులకు గురయ్యే అవకాశం ఉందని, ఇవి వ్యక్తిగత మరియు ఆర్థిక సమాచారాన్ని దెబ్బతీసే అవకాశం ఉందని వినియోగదారు అంగీకరిస్తున్నారు.
- **ఫిషింగ్ మరియు సోషల్ ఇంజనీరింగ్ దాడులు:** ఫిషింగ్ ఇమెయిల్‌లు, మోసపూరిత వెబ్‌సైట్‌లు, కాల్‌లు, సందేశాలు లేదా సున్నితమైన బ్యాంకింగ్ ఆధారాలను సేకరించే ఇతర మోసపూరిత పద్ధతుల ద్వారా లక్ష్యంగా

చేసుకోవచ్చు. వినియోగదారులు అప్రమత్తంగా మరియు జాగ్రత్తగా ఉండాలి, అనుమానాస్పద అభ్యర్థనలకు స్పందించకుండా ఉండాలి.

- **మాల్వేర్ దాడులు:** పరికరాల్లో హానికర సాఫ్ట్‌వేర్ (మాల్వేర్) ఇన్‌స్టాల్ చేయడం వల్ల వ్యక్తిగత డేటా, లాగిన్ ఆధారాలు మరియు లావాదేవీ వివరాలకు అనధికార ప్రాప్యతకు దారితీయవచ్చు. వినియోగదారులు తమ పరికరాలను నమ్మకమైన భద్రతా సాఫ్ట్‌వేర్‌తో రక్షించుకోవాలి మరియు విశ్వసనీయం కాని మూలాల నుండి అప్లికేషన్‌లను డౌన్‌లోడ్ చేయకుండా ఉండాలి.
- **ప్రాసెసింగ్ లోపాలు:** సిస్టమ్ లోపాలు, సాఫ్ట్‌వేర్ బగ్‌లు లేదా మానవ ఇన్‌పుట్ లోపాల కారణంగా, లావాదేవీల వైఫల్యాలతో సహా కానీ వీటికే పరిమితం కాని ప్రాసెసింగ్‌లో తప్పులు సంభవించవచ్చు. బ్యాంకు సంబంధిత తీవ్రమైన నిర్లక్ష్యం లేదా ఉద్దేశపూర్వక దుష్ప్రవర్తన వల్ల సంభవించినవి తప్ప, మరే ఇతర లోపాలు లేదా నష్టాలకు యాక్సిస్ బ్యాంక్ బాధ్యత వహించదని వినియోగదారు స్పష్టంగా అంగీకరిస్తున్నారు.
- **లావాదేవీ సంబంధిత రిస్కులు:** ఇంటర్నెట్ బ్యాంకింగ్ ద్వారా నిర్వహించబడే లావాదేవీలు కొన్నిసార్లు సాంకేతిక సమస్యలు, నెట్‌వర్క్ వైఫల్యాలు, సర్వర్ డౌన్‌టైమ్ లేదా లావాదేవీ ప్రాసెసింగ్ లోపాల కారణంగా ఆలస్యం, వైఫల్యాలు లేదా తప్పులను ఎదుర్కోవచ్చు. తన సహేతుక నియంత్రణకు మించిన విధంగా లావాదేవీల్లో ఏర్పడిన అంతరాయాలు వల్ల కలిగే నష్టాలకు యాక్సిస్ బ్యాంక్ బాధ్యత వహించదు.
- **భద్రతా ఉల్లంఘన:** పటిష్టమైన సైబర్ సెక్యూరిటీ మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసినప్పటికీ, అనధికార చొరబాట్లు, హ్యాకింగ్ ప్రయత్నాలు లేదా డేటా ఉల్లంఘనలు లాంటి ప్రమాదం ఇంకా మిగిలే ఉంటుంది. బ్యాంకు సహేతుక నియంత్రణకు అతీతమైన భద్రతా ఉల్లంఘనల ఫలితంగా సంభవించే ఏవైనా నష్టాలు లేదా పరిహారాలకు యాక్సిస్ బ్యాంక్ బాధ్యత వహించదని వినియోగదారులు అంగీకరిస్తున్నారు.
- **డేటా ఉల్లంఘనలు:** యాక్సిస్ బ్యాంక్ సహేతుక ప్రయత్నాలు చేసినప్పటికీ డేటా ఉల్లంఘనలు జరగవచ్చని వినియోగదారు అర్థం చేసుకున్నారు. ఇలాంటి ఉల్లంఘనలనేవి సున్నితమైన వ్యక్తిగత మరియు ఆర్థిక సమాచారాన్ని బహిర్గతం చేస్తాయి, గుర్తింపు దొంగతనం, ఆర్థిక మోసం మరియు గోప్యతా దాడికి గురయ్యే ప్రమాదాలు కలిగిస్తాయి.
- **మూడవ-పక్షం సేవా ప్రదాతలు:** యాక్సిస్ బ్యాంక్ కొన్ని సేవల కోసం మూడవ-పక్షం సేవా ప్రదాతలను నియమించుకోవచ్చు. మూడవ పక్షం ప్రదాతల మీద ఆధారపడడం వల్ల సేవల్లో వైఫల్యం లేదా అలాంటి మూడవ పక్షాల ద్వారా డేటా భద్రత ఉల్లంఘన జరగడం లాంటి రిస్కులు ఉండవచ్చని వినియోగదారు అంగీకరిస్తున్నారు. ఈ మూడవ పక్షం సంస్థల వల్ల సంభవించే ఏవైనా ఉల్లంఘనలు లేదా వైఫల్యాలకు బ్యాంకు బాధ్యత వహించదు.
- **సేవ అందుబాటులో లేకపోవడం:** షెడ్యూల్ చేయబడిన నిర్వహణ, సిస్టమ్ అప్‌డేట్‌లు లేదా ఊహించని సాంకేతిక సమస్యల కారణంగా ఇంటర్నెట్ బ్యాంకింగ్ సేవలకు ఎప్పటికప్పుడు అంతరాయం కలగవచ్చు. బ్యాంకింగ్ సేవలు అందుబాటులో లేనప్పుడు ఏవైనా జాప్యాలు, అంతరాయాలు లేదా బ్యాంకింగ్ సేవలు పొందలేకపోవడం లాంటి వాటికి యాక్సిస్ బ్యాంక్ బాధ్యత వహించదని వినియోగదారులు అర్థం చేసుకున్నారు మరియు అంగీకరిస్తున్నారు.

- **నియంత్రణ మరియు చట్టపరమైన రిస్కులు:** ఇంటర్నెట్ బ్యాంకింగ్ అనేది నియంత్రణా చట్రాలు, మార్గదర్శకాలు మరియు సమ్మతి అవసరాల్లో మార్పులకు లోబడి ఉంటుంది. చట్టాలు లేదా నిబంధనల్లో మార్పులనేవి ఇంటర్నెట్ బ్యాంకింగ్ సేవల కార్యాచరణ, లభ్యత లేదా భద్రతా ప్రమాణాల మీద ప్రభావం చూపవచ్చు.

బ్యాంకింగ్ సేవలు ఉపయోగించడం వల్ల కలిగే ఇలాంటి లేదా ఇతరత్రా అంతర్గత నష్టాల కారణంగా ఏర్పడే ప్రత్యక్ష, పరోక్ష, ఆకస్మిక లేదా పర్యవసాన నష్టాలకు యాక్సిస్ బ్యాంక్ బాధ్యత వహించదని వినియోగదారు అంగీకరిస్తున్నారు.

**23. రిస్కులు తగ్గించడానికి వినియోగదారు బాధ్యతలు**

- అప్లికేషన్లు మరియు ఆపరేటింగ్ సిస్టమ్‌లను క్రమం తప్పకుండా తాజా వెర్షన్‌లకు అప్‌డేట్ చేయండి.
- బ్యాంకింగ్ లావాదేవీలు నిర్వహించడం కోసం అసురక్షిత పబ్లిక్ వై-ఫై నెట్‌వర్క్‌లు ఉపయోగించడం మానుకోండి.
- అనుమానాస్పద లేదా అనధికార కార్యకలాపాలు గురించి తెలుసుకోవడం కోసం ఖాతా స్టేట్‌మెంట్‌లు మరియు లావాదేవీ హెచ్చరికలను క్రమం తప్పకుండా పర్యవేక్షించండి.
- పరికరాలు మరియు/లేదా బ్యాంకింగ్ ఆధారాల నష్టం, దొంగతనం లేదా రాజీపడడం లాంటి వాటి గురించి వెంటనే యాక్సిస్ బ్యాంక్‌కు నివేదించండి.
- వ్యక్తిగత లేదా ఆర్థిక సమాచారం కోరుతూ వచ్చే అయాచిత సందేశాలకు స్పందించే సమయంలో జాగ్రత్త వహించండి.
- భద్రతను కాపాడుకోవడానికి మరియు దుర్బలత్వాన్ని తగ్గించడానికి పాస్‌వర్డ్‌లు మరియు పిన్‌లను క్రమం తప్పకుండా మార్చండి.

**యాక్సిస్ బ్యాంక్ చేపట్టే చర్యలు:**

- వినియోగదారు డేటాను రక్షించడానికి ఎన్‌క్రిప్షన్, ఫైర్‌వాల్‌లు, సురక్షిత ప్రామాణీకరణ పద్ధతులు మరియు సాధారణ భద్రతా ఆడిట్‌లతో సహా అధునాతన భద్రతా చర్యలను యాక్సిస్ బ్యాంక్ ఉపయోగిస్తుంది. ఇలాంటి ప్రయత్నాలన్నీ చేసినప్పటికీ, నష్టాల నుండి పూర్తి రక్షణకు హామీ ఇవ్వడం సాధ్యం కాదని వినియోగదారు అంగీకరిస్తున్నారు.
- బ్యాంక్ చూపిన తీవ్ర నిర్లక్ష్యం లేదా ఉద్దేశపూర్వక దుష్ప్రవర్తన సందర్భాల్లో మినహా, పైన పేర్కొన్న రిస్కుల నుండి ఉత్పన్నమయ్యే ఏవైనా ప్రత్యక్ష, పరోక్ష, పర్యవసాన లేదా ఆకస్మిక నష్టాలు, పరిహారాలు, క్లెయిమ్‌లు, బాధ్యతలు లేదా ఖర్చుల కోసం లేదా యాక్సిస్ బ్యాంక్ ఇంటర్నెట్ బ్యాంకింగ్ అప్లికేషన్ వాడకంలో అంతర్లీనంగా ఉన్న ఏవైనా ఇతర రిస్కుల కోసం యాక్సిస్ బ్యాంక్ బాధ్యత వహించదని వినియోగదారు అంగీకరిస్తున్నారు.
- యాక్సిస్ బ్యాంక్ ఇంటర్నెట్ బ్యాంకింగ్ అప్లికేషన్‌ను ఉపయోగించడం కొనసాగించడం ద్వారా ఈ రిస్కులు, వారి బాధ్యతలు మరియు యాక్సిస్ బ్యాంక్ బాధ్యత పరిమితులను అర్థం చేసుకున్నారని మరియు అంగీకరిస్తున్నారని వినియోగదారు నిర్ధారిస్తున్నారు.

**24. సురక్షిత బ్యాంకింగ్**

**చేయవలసినవి మరియు చేయకూడనివి**

- యాక్సిస్ బ్యాంక్, ఆర్‌బిఐ లేదా అలాంటి ఇతర సంస్థలు మీ వ్యక్తిగత లేదా బ్యాంకింగ్ సమాచారం కోసం ఎప్పుడూ కాల్ చేయవు, ఇమెయిల్‌లు పంపవు లేదా ఎస్ఎంఎస్‌లు పంపవు. అటువంటి మోసాలకు బాధితులు కాకండి.
- మీకు విశ్వాసం లేని సందేశం/పంపినవారి నుండి వచ్చిన ఏ యుఆర్ఎల్ ని అనుసరించకండి.
- ఏటిఎం కార్డును ఉపయోగించేటప్పుడు లేదా శాఖలో నగదు లావాదేవీలు జరిపేటప్పుడు అపరిచితుల నుండి సహాయం తీసుకోకండి మరియు మీరు లావాదేవీలు చేస్తున్నప్పుడు ఎవరూ గమనించకుండా చూసుకోండి.
- సైబర్ కేఫ్/పబ్లిక్ కంప్యూటర్ నుండి మీ ఇంటర్నెట్ బ్యాంకింగ్ ఖాతాను యాక్సెస్ చేయకండి. ఒకవేళ మీరు అలా చేస్తే, మీ సొంత కంప్యూటర్ నుండి మీ పాస్‌వర్డ్‌లను మార్చండి.
- క్రమం తప్పకుండా లావాదేవీ హెచ్చరికను పొందడానికి బ్యాంకు వద్ద మీరు సరైన మొబైల్ నంబర్‌ను అప్‌డేట్ చేశారు అని నిర్ధారించుకోండి.

**సురక్షిత వినియోగ మార్గదర్శకాలు**

- తెలియని వినియోగదారులకు ఇంటర్నెట్ బ్యాంకింగ్ యాక్సెస్ ఇవ్వకండి.
- వసూలు అభ్యర్థనను అంగీకరించే సమయంలో, సరైన గ్రహీత ఆమోదించబడ్డారని నిర్ధారించుకోవడానికి జాగ్రత్త తీసుకోవాలి.
- మీ మొబైల్ నంబర్ మారినట్లయితే, మీకు ఎస్ఎంఎస్ నోటిఫికేషన్‌లు అందేలా చూసుకోవడానికి, మీ కొత్త మొబైల్ నంబర్ గురించి బ్యాంకుకు తెలియజేయడం మర్చిపోకండి.
- కాలర్ ట్యూన్లు, డయలర్ ట్యూన్లు ఆఫర్‌లను అంగీకరించే సమయంలో లేదా తెలిసిన లేదా తెలియని మూలాల నుండి ఇమెయిల్‌లు లేదా అటాచ్‌మెంట్‌లు తెరవడం/డౌన్‌లోడ్ చేసే సమయంలో జాగ్రత్తగా ఉండండి.
- క్రెడిట్ కార్డ్ వివరాలు, ఇంటర్నెట్ బ్యాంకింగ్ పాస్‌వర్డ్, వినియోగదారు ఐడి లాంటి సున్నితమైన సమాచారాన్ని మీ ఫోన్/కంప్యూటర్‌లో నిల్వ చేయకండి.
- క్రమం తప్పకుండా మీ పిన్‌ను మార్చండి.
- మీ గోప్యమైన డేటా/సమాచారాన్ని ఎవరైనా యాక్సెస్ చేయవచ్చు కాబట్టి బహిరంగ ప్రదేశాలలో బ్లూటూత్‌ను ఉపయోగించేటప్పుడు జాగ్రత్తగా ఉండండి.
- బ్యాంకు నుండి వచ్చినట్లుగా పేర్కొంటూ ఇమెయిల్‌లు/సోషల్ నెట్‌వర్కింగ్ సైట్‌లలో కనిపించే లింక్‌ల మీద క్లిక్ చేయకండి

## 25. రిస్కులు మరియు వినియోగదారు బాధ్యత

- వినియోగదారు అందించిన మొబైల్ నంబర్ మరియు/లేదా ఇమెయిల్ చిరునామాకు హెచ్చరికలను మరియు ఖాతాకు సంబంధించిన సమాచారాన్ని బ్యాంకు పంపుతుంది. బ్యాంకుకు అందించిన మొబైల్ నంబర్ మరియు ఇమెయిల్ చిరునామా ఖచ్చితమైనవిగా ఉన్నాయని మరియు బ్యాంకు రికార్డుల్లో అవి ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయబడి ఉన్నాయి అని నిర్ధారించుకోవాల్సిన బాధ్యత పూర్తిగా వినియోగదారు మీదే ఉంటుంది.
- తమ పరికరం మరియు ఇమెయిల్ ఖాతా భద్రతను కాపాడుకునే బాధ్యత పూర్తిగా వినియోగదారునిదే. అలాంటి సంప్రదింపు వివరాల ఖచ్చితత్వాన్ని లేదా భద్రతను కాపాడుకోవడంలో లేదా ఏవైనా మార్పులు గురించి

బ్యాంకుకు తెలియజేయడంలో వినియోగదారు విఫలమైతే, అది పూర్తిగా వినియోగదారు రిస్క్ మరియు బాధ్యతగా ఉంటుంది. సదరు సౌకర్యాన్ని నిరంతరాయంగా పొందడం కోసం తమ మొబైల్ ఫోన్ మరియు ఇమెయిల్ ఐడి యాక్టివ్‌గా ఉండేలా వినియోగదారు చూసుకోవాలి.

- మొబైల్ ఫోన్ మరియు/లేదా ఇమెయిల్ ద్వారా సమాచారం పంపడమనేది సహజంగానే అసురక్షితమైనదని మరియు కొన్ని రిస్కులకు లోబడి ఉంటుందని వినియోగదారు స్పష్టంగా అంగీకరిస్తున్నారు మరియు ఆమోదిస్తున్నారు. అలాంటి రిస్కులు ఉన్నప్పటికీ, తన స్వంత సౌలభ్యం కోసం మరియు అటువంటి రిస్కుల గురించి జాగ్రత్తగా మూల్యాంకనం చేసిన తర్వాతే, ఈ మార్గాల ద్వారా అందుకునే సూచనలు లేదా సమాచారం మీద చర్య తీసుకోవడానికి వినియోగదారు స్వచ్ఛందంగా బ్యాంకును అభ్యర్థించారు మరియు అధికారం ఇచ్చారు.
- అవసరమైన ప్రతిచోటా నిజమైన, సంపూర్ణమైన మరియు సరైన సమాచారం అందించడానికి వినియోగదారు అంగీకరిస్తారు మరియు బ్యాంకుకు సమర్పించిన డేటా ఖచ్చితత్వానికి అన్ని వేళలా తానే పూర్తి బాధ్యత వహిస్తారు. వినియోగదారు అందించిన తప్పు లేదా సరికాని సమాచారం వల్ల తలెత్తే ఏవైనా పరిణామాలకు బ్యాంకు బాధ్యత వహించదు.
- బ్యాంకు అందించిన సమాచారంలో ఏదైనా పొరపాటు ఉందని వినియోగదారు భావిస్తే, వినియోగదారు వెంటనే బ్యాంకుకు తెలియజేయాలి. బ్యాంకు తన వంతుగా, సాధ్యమైనంత వరకు ఆ లోపాన్ని సరిదిద్దడానికి ప్రయత్నిస్తుంది.
- హెచ్చరికలు లేదా ఇంటర్నెట్ బ్యాంకింగ్ సేవలు పొందాలనుకునే మొబైల్ నంబర్ మరియు/లేదా ఇమెయిల్ చిరునామాలో ఏదైనా మార్పు గురించి వినియోగదారు ఆలస్యం చేయకుండా బ్యాంకుకు తెలియజేయాలి.
- ఖాతాకు సంబంధించిన లావాదేవీలన్నీ వర్తించే బ్యాంకింగ్ పద్ధతులు, మరియు వినియోగదారు ఖాతాలు మరియు సంబంధిత సేవలకు వర్తించే ప్రస్తుత నిబంధనలు, షరతులు మరియు నియమాల ద్వారా నియంత్రించబడతాయి. అంతేకాకుండా, ఫోన్ బ్యాంకింగ్ మరియు నెట్ బ్యాంకింగ్ సేవలకు సంబంధించిన నిబంధనలు మరియు షరతులనేవి, వర్తించే మేరకు, మొబైల్ బ్యాంకింగ్/హెచ్చరికలు సదుపాయానికి కూడా వర్తిస్తాయి.
- బ్యాంకు ఏకపక్షంగా నిర్ణయించే అర్హతకు లోబడి, మొబైల్ బ్యాంకింగ్/హెచ్చరిక సదుపాయాన్ని యాక్సెస్ చేయడానికి వినియోగదారులను అభ్యర్థించవచ్చు. బ్యాంకు ఎప్పటికప్పుడు నిర్దేశించిన లేదా అందుబాటులో ఉంచిన పద్ధతిలో, ఏ సంఘటనలు హెచ్చరికలను ప్రేరేపిస్తాయో వినియోగదారు కూడా పేర్కొనవచ్చు. బ్యాంకు తన విచక్షణ మేరకు మరియు ఎలాంటి కారణం చెప్పకుండా అలాంటి దరఖాస్తును తిరస్కరించే సంపూర్ణ హక్కు కలిగి ఉంది.

## 26. అనుబంధం – బల్క్ చెల్లింపు సేవలు (పేప్రో)

1. పేమెంట్ ప్లాట్‌ఫామ్ మాడ్యూల్ అనేది బ్యాంక్ అందించే ఒక వెబ్ ఆధారిత చెల్లింపు సేవ. దీని ద్వారా బ్యాంక్ సంబంధిత వినియోగదారు క్లయింట్లు బ్యాంక్ వద్ద ఉన్న వినియోగదారు క్లయింట్ యొక్క

ఖాతా నుండి వినియోగదారు క్లయింట్ బ్యాంకుకు అందజేసిన సమాచారం ఆధారంగా వినియోగదారు పేర్కొన్న నిర్దిష్ట లబ్ధిదారులకు డబ్బు రెమిట్ చేయడానికి అభ్యర్థనను చేయవచ్చు.

2. యాక్సిస్ బ్యాంక్ సంబంధిత వివిధ ఉత్పత్తుల కోసం సింగిల్ అప్‌లోడ్ సౌకర్యంతో కూడిన పేమెంట్ ప్లాట్‌ఫామ్ మాడ్యూల్ సేవను, బ్యాంక్ నిర్దేశించే నిబంధనలు మరియు షరతులకు లోబడి పొందాలని వినియోగదారు కోరుకున్నారు మరియు ఇందుకోసం బ్యాంకును సంప్రదించారు. వినియోగదారుల ఖాతాలో తగినన్ని నిధులు అందుబాటులో ఉన్న పక్షంలో, వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా పేమెంట్ ప్లాట్‌ఫామ్ మాడ్యూల్ కింద ఫండ్ బదిలీ, ఐఎంపిఎస్, నెఫ్ట్, ఆర్‌టిజిఎస్, చెక్ ప్రింటింగ్, డిమాండ్ డ్రాఫ్ట్ ప్రింటింగ్, నగదు పంపిణీ, కరెక్షన్ చెక్ మరియు కరెక్షన్ డిమాండ్ డ్రాఫ్ట్ లాంటి సేవలను అందించడానికి బ్యాంక్ అంగీకరిస్తుంది.
3. చెల్లింపు ప్లాట్‌ఫామ్ సాఫ్ట్‌వేర్ అనేది ప్రాసెసింగ్ ఫండ్ బదిలీ, ఐఎంపిఎస్, నెఫ్ట్, ఆర్‌టిజిఎస్, చెక్ ప్రింటింగ్, డిమాండ్ డ్రాఫ్ట్ ప్రింటింగ్, కరెక్షన్ చెక్ మరియు కరెక్షన్ డిడి, నగదు డెలివరీ ఫైల్‌లు మరియు సాఫ్ట్‌వేర్ ద్వారా అందించే ఇతర సేవలను ఏర్పాటు చేయడానికి సాఫ్ట్‌వేర్ ద్వారా బ్యాంక్‌కి వీలు కల్పిస్తుంది. ఆ తర్వాత, వినియోగదారు ఇంటర్నెట్ ద్వారా ఫైల్‌లు అప్‌లోడ్ చేయాలి.
4. వినియోగదారు పాటించాల్సిన అప్‌లోడ్ ప్రక్రియకు సంబంధించిన వివరణాత్మక కార్యాచరణ క్రింద ఇవ్వబడింది. పేర్కొన్న ప్రక్రియ నుండి ఎలాంటి విచలనం అనుమతించబడదు.
5. ప్రాసెస్ ఫ్లోకు అనుగుణంగా, వినియోగదారు అప్‌లోడ్ చేసిన వివరాల ఆధారంగా మాత్రమే తన తరఫున చెక్‌లు/డిడిలు ముద్రించడానికి మరియు/లేదా ఆర్‌టిజిఎస్/నెఫ్ట్/ఫండ్ ట్రాన్స్‌ఫర్/ఐఎంపిఎస్ లావాదేవీలను అమలు చేయడానికి బ్యాంకుకి ఇందుమూలంగా వినియోగదారు అధికారం ఇస్తున్నారు. ఇంటర్నెట్ లేదా ఏదైనా ఇతర సమాచార సాంకేతిక వ్యవస్థకు సంబంధించిన ఏదైనా వైఫల్యం లేదా జాప్యానికి, అలాంటి వైఫల్యం అనేది బ్యాంకు సంబంధిత స్థూల మరియు ఉద్దేశపూర్వక నిర్లక్ష్యం వల్ల కానప్పుడు, దానికి బాధ్యత వహించాల్సిందిగా బ్యాంకుని కోరనని వినియోగదారు హామీ ఇస్తున్నారు.
6. చెక్ ప్రింటింగ్‌కు సంబంధించి వినియోగదారు చేసిన అభ్యర్థనల విషయంలో, సదరు నిర్దిష్ట ఖాతా కింద బ్యాంక్ ద్వారా ముద్రించబడిన చెక్‌లను మాత్రమే బ్యాంక్ గౌరవిస్తుందని వినియోగదారు హామీ ఇస్తున్నారు మరియు అంగీకరిస్తున్నారు. వినియోగదారు నుండి అందుకున్న నమూనా సంతకాల ఆధారంగా, బ్యాంక్ ఆ చెక్‌లను గౌరవిస్తుందని, అయితే వినియోగదారు ఆ నమూనా బ్యాంకుకు అందించి ఉండాలని మరియు అది బ్యాంకుకు వినియోగదారు సమర్పించిన బోర్డు తీర్మానానికి అనుగుణంగా ఉండాలని ఇరు పక్షాల మధ్య అంగీకరించబడింది. నమూనా సంతకాల ఆధారంగా పత్రాలను బ్యాంక్ గౌరవించడం అనేది పూర్తిగా వినియోగదారు సొంత పూచీ మరియు బాధ్యత మీద జరుగుతుంది. ఈ ఒప్పందం కింద ఊహించిన ఏర్పాటుకు వెలుపల ఉన్న శాఖల్లో సమర్పించిన అన్ని చెక్‌లు చెల్లింపు లేకుండా తిరిగి ఇవ్వబడతాయని మరియు ఈ విధంగా తిరిగి ఇవ్వబడిన ఇన్‌స్ట్రుమెంట్‌లకు బ్యాంక్ ఏ విధంగానూ బాధ్యత వహించదని వినియోగదారు అంగీకరిస్తున్నారు. బ్యాంకు ద్వారా చెక్, డిడి, కరెక్షన్ చెక్, కరెక్షన్ డిడి ముద్రించబడిన తర్వాత, వాటిని కొరియర్ సర్వీస్

ద్వారా గానీ లేదా పోస్ట్ ద్వారా గానీ వినియోగదారుకి డెలివరీ చేయడం లేదా డిస్పాచ్ చేయడం జరుగుతుందని వినియోగదారు అంగీకరిస్తున్నారు. అలాంటి రవాణా పూర్తిగా వినియోగదారు స్వీయ నష్టానికి మరియు బాధ్యతకు లోబడి ఉంటుందని మరియు ఈ నిబంధనలు మరియు షరతుల ఉద్దేశాల ప్రకారం, సదరు కొరియర్ సర్వీస్/పోస్ట్ అనేది వినియోగదారు సంబంధిత ఏజెంట్‌గా పరిగణించబడుతుందని స్పష్టంగా అంగీకరించబడింది.

7. డేటాను అధీకృత వ్యక్తి ద్వారానే అప్‌లోడ్ చేయిస్తానని వినియోగదారు హామీ ఇస్తున్నారు మరియు ఈ అధికారానికి సంబంధించిన బోర్డు తీర్మానం కాపీని బ్యాంకుకు వినియోగదారు అందజేయాలి. బ్యాంకులో తెరిచిన ఖాతాల్లో అధికారం ఇచ్చిన వారి సంతకాలు కూడా అప్‌డేట్ చేయబడతాయి.
8. బ్యాంకుకి వ్యతిరేకంగా ఈ నిబంధనలు మరియు షరతుల్లో ఎటువంటి సూచిత విధులు లేదా బాధ్యతలు ఉన్నట్లుగా భావించరాదు లేదా పరిగణించరాదు. పైన పేర్కొన్న విధంగా నిధులను బదిలీ చేయాల్సిన బాధ్యతతో పాటు, వినియోగదారు మరియు/లేదా లబ్ధిదారుని మధ్య కుదిరిన ఏదైనా ఒప్పందం, ఏర్పాటు లేదా అవగాహనలోని నిబంధనలేవీ బ్యాంకుకు వర్తించవు.
9. పైన పేర్కొన్న సైట్‌లో స్వీకరించబడిన అభ్యర్థనల ప్రామాణికత మరియు/లేదా చెల్లుబాటు మరియు/లేదా అధికారం గురించి పరిశీలించకుండానే, పేమెంట్ ప్లాట్‌ఫామ్ మాడ్యూల్‌లో ఆ అభ్యర్థనల మీద చర్య తీసుకునే హక్కు బ్యాంకుకు ఉంటుంది మరియు అలాంటి అభ్యర్థనలు ప్రామాణికమైనవిగా, చెల్లుబాటు అయ్యేవిగా మరియు సక్రమంగా అధికారం పొందినవిగా వినియోగదారు ద్వారా పరిగణించబడతాయి. చెల్లింపు ప్లాట్‌ఫామ్ మాడ్యూల్ ద్వారా బ్యాంక్‌కు వినియోగదారు అందించిన పైన పేర్కొన్న అభ్యర్థనలకు తిరస్కరించలేని విధంగా మరియు షరతులు లేని విధంగా కట్టుబడి ఉంటానని వినియోగదారు అంగీకరిస్తున్నారు మరియు వినియోగదారు ద్వారా పై వెబ్‌సైట్‌కు పంపబడినట్లు కనిపించే అలాంటి ఏవైనా అభ్యర్థనల ప్రామాణికత, చెల్లుబాటు లేదా అధికారాన్ని ప్రశ్నించడానికి వినియోగదారుకి హక్కు ఉండదు.
10. తనకు అందించబడిన వెబ్ సదుపాయం అనేది బ్యాంక్ ద్వారా నిర్ణయించబడిన నిర్దిష్ట ప్రయోజనం కోసం మాత్రమే ఉపయోగించబడుతుందని వినియోగదారు హామీ ఇస్తున్నారు.
11. అమలు చేయబడిన లావాదేవీల వివరాలను వినియోగదారు అందుకుంటారు మరియు ఆ జాబితాను అప్‌లోడ్ చేసిన డేటాతో సరిచూసుకోవడం వినియోగదారు బాధ్యతగా ఉంటుంది.
12. ఆన్‌లైన్ పాస్‌వర్డ్ జనరేషన్ మరియు రీసెట్ సౌకర్యం అందుబాటులో ఉంటే (బల్క్ అప్‌లోడ్ సౌకర్యం పొందుతున్న వినియోగదారులకు మాత్రమే), పాస్‌వర్డ్‌లను పంపడం కోసం ఇచ్చిన ఈ సమాచారాన్ని బ్యాంక్ నమోదు చేస్తుందని అర్థం. వినియోగదారు మొబైల్ నంబర్ లేదా ఇమెయిల్ ఐడి లేదా టోకెన్‌లో ఏదైనా మార్పు జరిగితే, అలాంటి మార్పు జరిగినప్పుడు అధీకృత సంతకందారు సంతకం చేసిన లెటర్ హెడ్ ద్వారా బ్యాంకుకు తెలియజేయాలి. నమోదిత సమాచారం మార్చడం కోసం బ్యాంకుకు ఆలస్యంగా సమాచారం అందించినప్పుడు లేదా అసలు సమాచారమే అందించనప్పుడు బ్యాంకు తీసుకునే చర్యల విషయంలో బ్యాంకుకు జరిగే నష్టానికి వినియోగదారు నష్టపరిహారం చెల్లిస్తారు.

వినియోగదారు వైపు నుండి ఫైల్ అప్‌లోడ్‌లు కోసం ప్రాసెస్ ఫ్లో.

1. క్లయింట్ ద్వారా డేటా నేరుగా చెల్లింపు ప్లాట్‌ఫామ్ మాడ్యూల్‌లో ముందే నిర్వచించిన పరస్పరం అంగీకరించబడిన ఫార్మాట్‌లో అప్‌లోడ్ చేయబడుతుంది. ప్రతి కార్పొరేట్‌కు ఒకటి కంటే ఎక్కువ ఉత్పత్తులు కేటాయించబడవచ్చు. క్లయింట్ కోరుకుంటే, ఒకే ఫైల్ ద్వారా వివిధ ఉత్పత్తులకు సంబంధించిన డేటాను అప్‌లోడ్ చేయవచ్చు.
2. డేటా అప్‌లోడ్ కోసం చెల్లింపు ప్లాట్‌ఫామ్ సంబంధిత వెబ్ ఇంటర్‌ఫేస్‌లోకి లాగిన్ కావడం ద్వారా, ఇంటర్‌నెట్ సహాయంతో కార్పొరేట్‌లు ఎక్కడి నుండైనా డేటాను అప్‌లోడ్ చేయవచ్చు. పేమెంట్ ప్లాట్‌ఫామ్‌ను యాక్సెస్ చేయడం కోసం కార్పొరేట్‌కి లాగిన్ ఐడి మరియు పాస్‌వర్డ్ అందించబడతాయి.
3. కార్పొరేట్ వినియోగదారులను నిర్వచించడానికి మరియు మాస్టర్ సంబంధిత కార్యకలాపాలు నిర్వహించడానికి యాక్సిస్ బ్యాంక్ అడ్మిన్‌కి హక్కులు ఉంటాయి. అవసరాన్ని బట్టి, అవసరమైన అధికారం కోరుతూ, బ్యాంకుకు అవసరమైన పత్రాలను సమర్పిస్తే, అదే కార్యకలాపాలను స్వతంత్రంగా నిర్వహించడం కోసం కార్పొరేట్ సంస్థలకు సైతం అవే హక్కులను అందించవచ్చు.
4. డేటా కచ్చితత్వం నిర్ధారించడానికి, డేటా అప్‌లోడ్ మరియు ఆథరైజేషన్ కోసం మేకర్ చెకర్ విధానం ఉంటుంది.
5. కార్పొరేట్ సంస్థ నిర్దేశించిన అధికార మ్యాట్రిక్స్ ప్రకారం ఫైల్‌లు ఆమోదించవచ్చు లేదా తిరస్కరించవచ్చు. ఎంచుకున్న ఫైల్‌ను అప్‌లోడ్ చేయడానికి లాగిన్ చేసిన వినియోగదారుకి హక్కులు ఉన్నాయో, లేదో తనిఖీ చేయడానికి ప్రామాణీకరణ నిర్వహించబడుతుంది.
6. ప్రాథమిక ధృవీకరణలు నిర్వహించబడతాయి. క్రింది పాయింట్లు తనిఖీ చేయబడతాయి:
   a) ఒకే ఫైల్ పేరు ఒకటి కంటే ఎక్కువసార్లు అప్‌లోడ్ చేయడానికి అనుమతించబడకూడదు.
   b) ప్రతి లావాదేవీ కోసం క్లయింట్ ఒక ప్రత్యేక సంఖ్య అందిస్తే, అదే లావాదేవీని ఒకటి కంటే ఎక్కువసార్లు అప్‌లోడ్ చేయడానికి అనుమతించకూడదు.
   c) కార్పొరేట్ ఐడి మరియు కార్పొరేట్ ఫార్మాట్ ధృవీకరణ మరియు ఉత్పత్తి ఐడి.
   d) అప్‌లోడ్ చేసిన ఫైల్‌లో చెల్లింపు చేయడానికి అవసరమైన తప్పనిసరి ఫీల్డ్‌లు తనిఖీ చేయండి.
   e) డేటా ఫైల్‌లో ఒకే ఫీల్డ్‌ల కోసం సెంట్రల్ డేటాబేస్ ఫార్మాట్‌లో పేర్కొన్న ఫీల్డ్ రకం మరియు ఫీల్డ్ పొడవును తనిఖీ చేయండి.
7. వివిధ కారణాలతో ఏదైనా ఫైల్ తిరస్కరించబడితే, ఆ తిరస్కరణకు గల కారణాలను ఫ్రంట్ ఎండ్‌లో సిస్టమ్ ప్రదర్శిస్తుంది, వాటిని క్లయింట్ సరిదిద్ది, సవరించిన డేటాను మళ్లీ అప్‌లోడ్ చేయవచ్చు.
8. అప్‌లోడ్ చేసిన కార్పొరేట్ డేటాలో కార్పొరేట్ ఖాతా నంబర్ ఉంటుంది. అప్‌లోడ్ చేసిన కార్పొరేట్ డేటాలో ఖాతా నంబర్ లేకపోతే, డిఫాల్ట్ విలువ ఉపయోగించబడుతుంది, ఇది కార్పొరేట్ మాస్టర్ టేబుల్ నుండి తీసుకోబడుతుంది.
9. అధీకృత ఫైల్‌లను బ్యాంక్ ప్రాసెస్ చేస్తుంది. అంటే, పేమెంట్ ఫైల్‌లో పేర్కొన్న లబ్ధిదారుని ఖాతా నంబర్ ఆధారంగా డైరెక్ట్ క్రెడిట్‌కు సంబంధించిన లావాదేవీలు సజావుగా నిర్వహించబడతాయి మరియు పైన పేర్కొన్న చెల్లింపు పద్ధతుల కోసం కటాఫ్ సమయానికి సహేతుకమైన సమయానికి ముందుగా కార్పొరేట్ సంస్థ అధికారం ఇస్తే, ఆర్‌టిజిఎస్/నెఫ్ట్/ఐఎంపిఎస్/నగదు పంపిణీ లావాదేవీలు కూడా సజావుగా

నిర్వహించబడతాయి.

10. ఈ ఒప్పందం ప్రకారం, వినియోగదారు చెక్‌లు/డిమాండ్ డ్రాఫ్ట్‌లు/కరెక్షన్ డిడిలకు సంబంధించిన డేటా అనేది బ్యాంక్ సంబంధిత సుదూర శాఖలు లేదా వినియోగదారు ద్వారా ప్రింట్ చేయబడుతుంది. బ్యాంకు నియంత్రణకు అతీతమైన కారణాల వల్ల సదరు నెట్‌వర్క్ పనితీరులో ఏదైనా లోపం ఏర్పడితే మరియు/లేదా అది పనిచేయడం ఆగిపోతే, అలాంటి అంతరాయం సమయంలో నాకు/మాకు మంజూరు చేయబడిన ప్రయోజనాలు మరియు సౌకర్యాలు నిలిపివేయబడతాయి. ఈ సందర్భంలో, అలాంటి నిలిపివేత వల్ల తలెత్తే ఏవైనా నష్టాలు/పరిహారం మరియు/లేదా ఇతర పరిణామాల కోసం బ్యాంకు నాకు/మాకు ఏ విధంగానూ బాధ్యత వహించదు.

## 27. అనుబంధం - హోస్ట్ టూ హోస్ట్ చెల్లింపులు

1. పేమెంట్ ప్లాట్‌ఫామ్ మాడ్యూల్ అనేది బ్యాంక్ అందించే ఒక వెబ్ ఆధారిత చెల్లింపు సేవ. దీని ద్వారా బ్యాంక్ సంబంధిత వినియోగదారు క్లయింట్లు బ్యాంక్ వద్ద ఉన్న వినియోగదారు క్లయింట్ యొక్క ఖాతా నుండి వినియోగదారు క్లయింట్ బ్యాంకుకు అందజేసిన సమాచారం ఆధారంగా వినియోగదారు పేర్కొన్న నిర్దిష్ట లబ్ధిదారులకు డబ్బు రెమిట్ చేయడానికి అభ్యర్థనను చేయవచ్చు.
2. బ్యాంక్ నిర్దేశించిన నిబంధనలు మరియు షరతులకు లోబడి, యాక్సిస్ బ్యాంక్ సంబంధిత వివిధ ఉత్పత్తుల్లో హోస్ట్ టూ హోస్ట్ సేవ కోసం పేమెంట్ ప్లాట్‌ఫామ్ మాడ్యూల్ సేవను పొందాలని వినియోగదారు కోరుకుంటున్నారు మరియు అందుకోసం వారు బ్యాంకును సంప్రదించారు. నిధుల బదిలీ, ఐఎంపిఎస్, నెఫ్ట్, ఆర్‌టిజిఎస్, జీతం మరియు చట్టబద్ధమైన చెల్లింపులు లాంటి సేవలు అందించడానికి బ్యాంకు అంగీకరించింది.
3. వినియోగదారు ఖాతాలోని ఉపయోగించడానికి అందుబాటులో ఉన్న నిధుల లభ్యతకు లోబడి, వినియోగదారుల అవసరాలకు అనుగుణంగా పేమెంట్ ప్లాట్‌ఫామ్ మాడ్యూల్ కింద చెక్కు ముద్రణ, డిమాండ్ డ్రాఫ్ట్ ముద్రణ, కరెక్షన్ చెక్ మరియు కరెక్షన్ డిడి.
4. పేమెంట్ ప్లాట్‌ఫామ్ సాఫ్ట్‌వేర్ అనేది డబ్బు బదిలీ ప్రాసెస్ చేయండి, ఐఎంపిఎస్, నెఫ్ట్, ఆర్‌టిజిఎస్, చెక్ ప్రింటింగ్, డిమాండ్ డ్రాఫ్ట్ ప్రింటింగ్, కరెక్షన్ చెక్కు మరియు కరెక్షన్ డిడి, ఫైల్‌లు మరియు సాఫ్ట్‌వేర్ ద్వారా అందించే ఇతర సేవలను ఏర్పాటు చేయడానికి బ్యాంక్‌కి వీలు కల్పిస్తుంది. అటుపై, ఇంటర్‌నెట్ ద్వారా ఫైళ్లను వినియోగదారు అప్‌లోడ్ చేయాలి.
5. వినియోగదారు పాటించాల్సిన అప్‌లోడ్ ప్రక్రియకు సంబంధించిన వివరణాత్మక కార్యాచరణ క్రింద ఇవ్వబడింది. పేర్కొన్న ప్రక్రియ నుండి ఎలాంటి విచలనం అనుమతించబడదు.

<u>హోస్ట్ టూ హోస్ట్ ప్రాసెస్ కోసం ప్రాసెస్ ఫ్లో:</u>

I. వినియోగదారు సంబంధిత ఇఆర్‌పి/సాఫ్ట్‌వేర్ అనేది యాక్సిస్ బ్యాంక్‌తో అంగీకరించిన ఫార్మాట్ ప్రకారం చెల్లింపు లావాదేవీలు రూపొందిస్తుంది.

II. ఒప్పందం కుదుర్చుకున్న హోస్ట్ టూ హోస్ట్ (హెచ్2హెచ్) ఇంటిగ్రేషన్ ప్రక్రియ ప్రకారం, చెల్లింపు లావాదేవీలు ఎన్‌క్రిప్టెడ్ పద్ధతిలో యాక్సిస్ బ్యాంక్‌కు పంపబడతాయి.

III. చెల్లుబాటు అయ్యే చెల్లింపు అభ్యర్థనలనేవి వినియోగదారు ద్వారా అవసరమైన ఆమోదం కోసం యాక్సిస్ బ్యాంక్ పోర్టల్‌లో అందుబాటులో ఉంటాయి.

IV. అధీకృత చెల్లింపు లావాదేవీలనేవి లావాదేవీ వివరాల ప్రకారం బ్యాంక్ స్థాయిలో ఫండ్ బదిలీగా లేదా ఆర్‌బిఐ/ఎన్‌పిసిఐ ద్వారా ప్రాసెస్ చేయబడతాయి.

V. హెచ్2హెచ్ ఇంటిగ్రేషన్ ద్వారా వినియోగదారు ఇఆర్‌పి/సాఫ్ట్‌వేర్ ద్వారా లావాదేవీల స్థితి/ ఎంఐఎస్/ రిపోర్ట్ ఆటోమేటిక్‌గా అందించబడుతుంది

6. ప్రాసెస్ ఫ్లోకు అనుగుణంగా వినియోగదారు అప్‌లోడ్ చేసిన వివరాల ఆధారంగా మాత్రమే తన తరఫున చెక్‌లు/డిడిలు ముద్రించడానికి మరియు/లేదా ఆర్‌టిజిఎస్/నెఫ్ట్/ఫండ్ బదిలీ లావాదేవీలు అమలు చేయడానికి బ్యాంకుకు వినియోగదారు అధికారం ఇస్తున్నారు. ఇంటర్నెట్ లేదా ఏదైనా ఇతర సమాచార సాంకేతిక వ్యవస్థకు సంబంధించిన ఏదైనా వైఫల్యం లేదా జాప్యానికి, అలాంటి వైఫల్యం అనేది బ్యాంకు సంబంధిత తీవ్రమైన మరియు ఉద్దేశపూర్వక నిర్లక్ష్యం వల్ల కానప్పుడు, దానికి బాధ్యత వహించాల్సిందిగా బ్యాంకుని కోరనని వినియోగదారు హామీ ఇస్తున్నారు.

7. చెక్ ప్రింటింగ్‌కు సంబంధించి వినియోగదారు చేసిన అభ్యర్థనల విషయంలో, సదరు నిర్దిష్ట ఖాతా కింద బ్యాంక్ ద్వారా ముద్రించబడిన చెక్‌లను మాత్రమే బ్యాంక్ గౌరవిస్తుందని వినియోగదారు హామీ ఇస్తున్నారు మరియు అంగీకరిస్తున్నారు. వినియోగదారు నుండి అందుకున్న నమూనా సంతకాల ఆధారంగా, బ్యాంక్ ఆ చెక్కులను గౌరవిస్తుందని, అయితే వినియోగదారు ఆ నమూనా బ్యాంకుకు అందించి ఉండాలని మరియు అది బ్యాంకుకు వినియోగదారు సమర్పించిన బోర్డు తీర్మానానికి అనుగుణంగా ఉండాలని ఇరు పక్షాల మధ్య అంగీకరించబడింది. నమూనా సంతకాల ఆధారంగా పత్రాలను బ్యాంక్ గౌరవించడం అనేది పూర్తిగా వినియోగదారు సొంత పూచీ మరియు బాధ్యత మీద జరుగుతుంది. ఈ ఒప్పందం కింద ఊహించిన ఏర్పాటుకు వెలుపల ఉన్న శాఖల్లో సమర్పించిన అన్ని చెక్కులు చెల్లింపు లేకుండా తిరిగి ఇవ్వబడతాయని మరియు ఈ విధంగా తిరిగి ఇవ్వబడిన సాధనాలకు బ్యాంక్ ఏ విధంగానూ బాధ్యత వహించదని వినియోగదారు అంగీకరిస్తున్నారు. బ్యాంకు ద్వారా చెక్, డిడి, కరెక్షన్ చెక్, కరెక్షన్ డిడి ముద్రించబడిన తర్వాత, వాటిని కొరియర్ సర్వీస్ ద్వారా గానీ లేదా పోస్ట్ ద్వారా గానీ వినియోగదారుకి అందజేయడం జరుగుతుందని వినియోగదారు అంగీకరిస్తున్నారు. అలాంటి రవాణా పూర్తిగా వినియోగదారు స్వంత రిస్క్ మరియు బాధ్యతకు లోబడి ఉంటుందని మరియు ఈ నిబంధనలు మరియు షరతుల ప్రయోజనాల ప్రకారం, సదరు కొరియర్ సర్వీస్/పోస్ట్ అనేది వినియోగదారు సంబంధిత ఏజెంట్‌గా పరిగణించబడుతుందని స్పష్టంగా అంగీకరించబడింది.

8. డేటాను అధీకృత వ్యక్తి ద్వారానే అప్‌లోడ్ చేయిస్తానని వినియోగదారు హామీ ఇస్తున్నారు మరియు ఈ అధికారానికి సంబంధించిన బోర్డు తీర్మానం కాపీని బ్యాంకుకు వినియోగదారు అందజేయాలి. బ్యాంకులో తెరిచిన ఖాతాల్లో అధికారం ఇచ్చిన వారి సంతకాలు కూడా అప్‌డేట్ చేయబడతాయి.

9. బ్యాంకుకి వ్యతిరేకంగా ఈ నిబంధనలు మరియు షరతుల్లో ఎటువంటి సూచిత విధులు లేదా బాధ్యతలు ఉన్నట్లుగా భావించరాదు లేదా పరిగణించరాదు. పైన పేర్కొన్న విధంగా నిధులను బదిలీ చేయాల్సిన బాధ్యతతో పాటు, వినియోగదారు మరియు/లేదా లబ్ధిదారుని మధ్య కుదిరిన ఏదైనా ఒప్పందం, ఏర్పాటు లేదా అవగాహనలోని నిబంధనలేవీ బ్యాంకుకు వర్తించవు.

10. పైన పేర్కొన్న సైట్‌లో స్వీకరించబడిన అభ్యర్థనల ప్రామాణికత మరియు/లేదా చెల్లుబాటు మరియు/లేదా అధికారం గురించి పరిశీలించకుండానే, పేమెంట్ ప్లాట్‌ఫామ్ మాడ్యూల్‌లో ఆ అభ్యర్థనల మీద చర్య తీసుకునే

హక్కు బ్యాంకుకు ఉంటుంది మరియు అలాంటి అభ్యర్థనలు ప్రామాణికమైనవిగా, చెల్లుబాటు అయ్యేవిగా మరియు సక్రమంగా అధికారం పొందినవిగా వినియోగదారు ద్వారా పరిగణించబడతాయి. హోస్ట్ టూ హోస్ట్ సర్వీస్ ద్వారా బ్యాంకుకు పంపిన పైన పేర్కొన్న అభ్యర్థనలకు వినియోగదారు తిరిగి మార్చలేని విధంగా మరియు షరతులు లేకుండా కట్టుబడి ఉంటారని వినియోగదారు దీని ద్వారా అంగీకరిస్తున్నారు మరియు వినియోగదారు ద్వారా పై వెబ్‌సైట్‌కు పంపినట్లుగా కనిపించే అలాంటి ఏవైనా అభ్యర్థనల ప్రామాణికత, చెల్లుబాటు లేదా అధికారాన్ని ప్రశ్నించడానికి వినియోగదారుకి హక్కు ఉండదు.

11. వినియోగదారుకి అందించబడిన హోస్ట్ టూ హోస్ట్ సేవతో సహా వెబ్ సదుపాయాన్ని, బ్యాంక్ నిర్దేశించిన నిర్దిష్ట ప్రయోజనం కోసం మాత్రమే ఉపయోగించుకుంటానని వినియోగదారు హామీ ఇస్తున్నారు.
12. రివర్స్ ఫీడ్ ద్వారా లేదా ఇతరత్రా మార్గాల ద్వారా జరిపిన లావాదేవీల వివరాలను వినియోగదారు అందుకుంటారు మరియు ఆ జాబితాను లావాదేవీల డేటాతో సరిచూసుకోవడం వినియోగదారు బాధ్యతగా ఉంటుంది.
13. ఆన్‌లైన్ పాస్‌వర్డ్ జనరేషన్ మరియు రీసెట్ సౌకర్యం వినియోగించుకుంటే, పాస్‌వర్డ్‌లను పంపడం కోసం అందించిన ఈ సమాచారాన్ని బ్యాంక్ నమోదు చేసుకుంటుందని అర్థం చేసుకోవాలి. వినియోగదారు మొబైల్ నంబర్ లేదా ఇమెయిల్ ఐడి లేదా టోకెన్‌లో ఏదైనా మార్పు జరిగితే, అలాంటి మార్పు జరిగినప్పుడు అధీకృత సంతకందారు సంతకం చేసిన లెటర్ హెడ్ ద్వారా బ్యాంకుకు తెలియజేయాలి. నమోదిత సమాచారం మార్చడం కోసం బ్యాంకుకు ఆలస్యంగా సమాచారం అందించినప్పుడు లేదా అసలు సమాచారమే అందించనప్పుడు బ్యాంకు తీసుకునే చర్యల విషయంలో బ్యాంకుకు నష్టం కలగకుండా చూసే బాధ్యత వినియోగదారు మీద ఉంటుంది.
14. ఈ ఒప్పందం కింద అందించిన సాఫ్ట్‌వేర్ మరియు హార్డ్‌వేర్‌ను నష్టాలు, దుర్వినియోగం, అనధికార యాక్సెస్ మరియు దొంగతనం నుండి రక్షించడానికి వినియోగదారు అంగీకరిస్తారు.
15. ఏదైనా వ్యత్యాసం ఉంటే, పరస్పరం అంగీకరించిన సమయం లోపల బ్యాంకుకి వినియోగదారు తెలియజేయాలి.
16. బ్యాంకులోని వ్యవస్థల మధ్య మరియు వినియోగదారు వద్ద పరస్పరం అనుకూల సమయంలో డేటా మార్పిడిని సులభతరం చేయడానికి, దాని ప్రాంగణంలో హార్డ్‌వేర్ మరియు సాఫ్ట్‌వేర్‌లు ఏర్పాటు చేయడం, భర్తీ చేయడం మరియు నియమిత కాలపు నిర్వహణ కోసం బ్యాంక్ అధికారులు మరియు దాని అధీకృత ప్రతినిధులకు అనియంత్రిత యాక్సెస్‌ను అనుమతించడానికి వినియోగదారు అంగీకరిస్తున్నారు.
17. ఈ సేవ నిలిపివేయబడితే, ఈ ఒప్పందం కింద వినియోగదారుకి బ్యాంక్ అందించిన హార్డ్‌వేర్ మరియు సాఫ్ట్‌వేర్ మొత్తాన్ని బ్యాంక్ తిరిగి తీసుకుంటుంది.
18. ఈ సేవ నిలిపివేయబడిన పక్షంలో, వినియోగదారు తన హార్డ్‌వేర్ సిస్టమ్స్‌లో బ్యాంక్ లేదా దాని ప్రతినిధుల ద్వారా ఇన్‌స్టాల్ చేయబడిన అన్ని సాఫ్ట్‌వేర్‌లను తక్షణమే మరియు శాశ్వతంగా నాశనం చేయడానికి మరియు ఈ ఒప్పందం కింద బ్యాంక్ అందించిన సాఫ్ట్‌వేర్ మరియు పత్రాలను కలిగి ఉన్న మొత్తం మీడియాను బ్యాంకుకు తిరిగి ఇవ్వడానికి అంగీకరిస్తున్నారు.
19. వినియోగదారు సంబంధిత ఇఆర్‌పి/అప్లికేషన్ నుండి చెల్లింపులు ప్రారంభించిన తర్వాత, వినియోగదారు సూచనల ఆధారంగా హెచ్2హెచ్ లావాదేవీలను ముందస్తు ఆమోదం పొందిన లావాదేవీలుగా బ్యాంక్ ప్రాసెస్

చేస్తుందని మరియు అలాంటి ముందస్తు ఆమోదం పొందిన లావాదేవీల ప్రాసెసింగ్ నుండి అలాంటి సూచనలు అందిన తర్వాత, తదుపరి అనుమతి లేకుండా 'నేరుగా' సజావుగా ప్రాసెస్ చేయబడుతుందని వినియోగదారు అంగీకరిస్తున్నారు మరియు నిర్ధారిస్తున్నారు. అలాంటి సందర్భంలో, వినియోగదారు సూచనల ఆధారంగా బ్యాంక్ సదుద్దేశంతో చర్య తీసుకుంటుంది కాబట్టి, వినియోగదారుకి ఏదైనా నష్టం/డ్యామేజీ వాటిల్లితే, దాని విషయంలో ఏ విధంగానూ బ్యాంకుని బాధ్యురాలిగా లేదా జవాబుదారీగా వినియోగదారు పరిగణించకూడదు.

## 28. అనుబంధం - సేవా అభ్యర్థనలు

1. **మొబైల్ నంబర్ అప్‌డేట్:** ఖాతాకు సంబంధించిన ఏవైనా సమాచారాలు మరియు లావాదేవీల వివరాలను పంపడం కోసం బ్యాంకు రికార్డుల్లో మొబైల్ నంబర్‌ను అప్‌డేట్ చేయవచ్చు. బ్యాంక్ సముచితమని భావించిన ఏదైనా లావాదేవీ సంబంధిత ప్రామాణికతను నిర్ధారించడానికి ధృవీకరణ, కాల్ బ్యాక్‌లు లేదా తనిఖీలు చేయడానికి అప్‌డేట్ చేయబడిన నంబర్ ద్వారా నన్ను సంప్రదించడానికి బ్యాంకుకి నేను అధికారం ఇస్తున్నాను. ఈ మొబైల్ నంబర్ నా ఆధీనంలోనే ఉందని మరియు దీనిని ఏ మూడవ పక్షం ఉపయోగించడం లేదని నేను ధృవీకరిస్తున్నాను. నేను నా మొబైల్ నంబర్ మారిస్తే, ఆ విషయాన్ని బ్యాంకుకి సకాలంలో తెలియజేస్తానని నేను హామీ ఇస్తున్నాను.
2. **స్కీమ్ కోడ్ మార్పిడి:** ఎంచుకున్న కొత్త స్కీమ్ కోడ్‌కు సంబంధించిన ఫీచర్లు మరియు ఛార్జీల నిర్మాణాన్ని మేము చదివాము మరియు అర్థం చేసుకున్నాము మరియు ఇది తదుపరి ఛార్జ్ సైకిల్ నుండి వర్తిస్తుంది, ఇది తదుపరి నెల 1వ తేదీ నుండి అమలులోకి వస్తుంది.
3. **ఇ-మెయిల్ ఐడి అప్‌డేట్:** ఇ-మెయిల్ ఐడిని ఖాతా స్థాయిలో అప్‌డేట్ చేయవచ్చు. ఖాతా స్టేట్‌మెంట్ మరియు బ్యాంక్ నుండి వచ్చే సమాచారాలు ఈ రిజిస్టర్డ్ ఇ-మెయిల్ ఐడికి పంపబడతాయి. ఇమెయిల్ ఐడిని అప్‌డేట్ చేసిన తర్వాత, భౌతిక స్టేట్‌మెంట్‌ను పంపడం నిలిపివేయబడుతుంది.
4. **చెక్ బుక్ అభ్యర్థన:** వర్తించే చెక్ బుక్ ఛార్జీలను చెల్లించడానికి మరియు ఆ మొత్తం నా ఖాతా నుండి మినహాయించబడటానికి నేను అంగీకరిస్తున్నాను
5. **చెక్ చెల్లింపును నిలిపివేయడం:** సింగిల్ చెక్‌ను ఆపివేయడానికి, ఆ చెక్‌ను ఎంచుకుని, చెల్లింపును నిలిపివేయడానికి చెక్ నంబర్‌ను నమోదు చేయండి. ఒక శ్రేణిలో ఉన్న అనేక చెక్‌లను ఆపడానికి, "సింగిల్ చెక్" ఎంచుకోండి మరియు మీరు ఆపాలనుకుంటున్న చెక్ శ్రేణిని నమోదు చేయండి. మీకు చెక్ నంబర్ గుర్తు లేకపోతే, "చెక్ నంబర్‌ను శోధించండి మరియు చెల్లింపును ఆపండి"ని ఎంచుకోండి. మీ అభ్యర్థన తక్షణమే ప్రాసెస్ చేయబడుతుందని, ఒకసారి సమర్పించిన తర్వాత, ఆ అభ్యర్థనను ఉపసంహరించుకోలేరని దయచేసి గమనించండి.

6. **జిఎస్‌టిఐఎస్ అప్‌డేట్:**

1. నేను/మేము ఇందుమూలంగా యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ ("బ్యాంక్") కు నా/మా స్పష్టమైన సమ్మతిని అందిస్తున్నాము మరియు అధికారం ఇస్తున్నాము:

1. నా/మా పాన్ నంబర్‌ని బ్యాంక్ ఉపయోగించడానికి, యాక్సెస్ చేయడానికి, ప్రాసెస్ చేయడానికి మరియు నిల్వ చేయడానికి, బ్యాంక్ నియమించిన సేవా ప్రదాత అయిన కర్జా టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ ("కర్జా")తో పంచుకోవడానికి, [నా జిఎస్‌టిఐఎన్ నంబర్, జిఎస్‌టిఐఎన్ స్థితి, రిజిస్టర్డ్ మొబైల్ నంబర్, రిజిస్టర్డ్ ఇమెయిల్ ఐడి, చిరునామా ("జిఎస్‌టిఐఎన్ డేటా")ను జిఎస్‌టిఐఎన్ పోర్టల్ నుండి కర్జా పొందడానికి, జిఎస్‌టిఐఎన్ డేటాను బ్యాంక్ మరియు దాని గ్రూప్ అనుబంధ సంస్థలతో పంచుకోవడానికి, బదిలీ చేయడానికి మరియు వెల్లడించడానికి వీలుగా] మరియు,
2. [బ్యాంక్ మరియు దాని గ్రూప్ అనుబంధ సంస్థల ఉత్పత్తులు & సేవల నాణ్యతను పర్యవేక్షించడం, మూల్యాంకనం చేయడం మరియు మెరుగుపరచడం కోసం, క్రెడిట్ అప్రైజల్, క్రెడిట్ బ్యూరో తనిఖీలు, క్రెడిట్ స్కోరింగ్ నమూనాలు మరియు వ్యాపార వ్యూహాలను అభివృద్ధి చేయడం, మోసం గుర్తింపు మరియు మనీలాండరింగ్ నిరోధక బాధ్యతల కోసం మరియు జిఎస్‌టిఐఎన్ డేటాను క్రెడిట్ ఇన్ఫర్మేషన్ కంపెనీలు, ఇన్ఫర్మేషన్ యుటిలిటీలు, ఇతర బ్యాంకులు మరియు ఆర్థిక సంస్థలకు మరియు నియంత్రణ అధికారులు, దర్యాప్తు సంస్థలు, న్యాయ, పాక్షిక-న్యాయ మరియు చట్టబద్ధమైన అధికారులతో పంచుకోవడం మరియు వెల్లడించడానికి] జిఎస్‌టిఐఎన్ డేటాను బ్యాంక్ మరియు దాని గ్రూప్ అనుబంధ సంస్థలు [ఉపయోగించడానికి, యాక్సెస్ చేయడానికి, ప్రాసెస్ చేయడానికి, నిల్వ చేయడానికి, ధృవీకరించడానికి, ప్రొఫైల్ చేయడానికి, విశ్లేషించడానికి, పంచుకోవడానికి, బదిలీ చేయడానికి మరియు వెల్లడించడానికి].

2. జిఎస్‌టిఐఎన్ డేటాను కర్జా ఏ విధంగా ఉల్లంఘించినా లేదా దుర్వినియోగం చేసినా దానికోసం బ్యాంకుని నేను/మేము బాధ్యులుగా చేయము లేదా బాధ్యత వహించాలని కోరుకోము మరియు నా/మా జిఎస్‌టిఐఎన్ డేటాను కర్జా ఏ విధంగా ఉపయోగిస్తోందని ఆడిట్ చేయడానికి, పర్యవేక్షించడానికి, సమీక్షించడానికి మరియు అంచనా వేయడానికి బ్యాంక్ బాధ్యత వహించదని నేను/మేము అంగీకరిస్తున్నాము, ధృవీకరిస్తున్నాము మరియు అంగీకరిస్తున్నాము.

7. **ఐఇ కోడ్ అప్‌డేట్:**

1. నేను/మేము ఇందుమూలంగా యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ ("బ్యాంక్") కు నా/మా స్పష్టమైన సమ్మతిని అందిస్తున్నాము మరియు అధికారం ఇస్తున్నాము:

(a) నా/మా ఐఇసి నంబర్‌ని బ్యాంక్ ఉపయోగించడానికి, యాక్సెస్ చేయడానికి, ప్రాసెస్ చేయడానికి మరియు నిల్వ చేయడానికి, బ్యాంక్ నియమించిన సేవా ప్రదాత అయిన జోకాటా ఫైనాన్షియల్ అడ్వైజరీ మరియు టెక్నాలజీ ("జోకాటా")తో పంచుకోవడానికి, [నా ఐఇసి నంబర్, డిజిఎఫ్‌టి పోర్టల్ నుండి ఐఇసి స్థితిని జోకాటా పొందడానికి మరియు బ్యాంక్ మరియు దాని గ్రూప్ అనుబంధ సంస్థలతో ఐఇసి డేటాను పంచుకోవడానికి, బదిలీ చేయడానికి మరియు వెల్లడించడానికి] మరియు,

(b) బ్యాంక్ మరియు దాని గ్రూప్ అనుబంధ సంస్థలు ఐఇసి డేటాను [బ్యాంక్ మరియు దాని గ్రూప్ అనుబంధ సంస్థల ఉత్పత్తులు & సేవల నాణ్యతను పర్యవేక్షించడం, మూల్యాంకనం చేయడం మరియు మెరుగుపరచడం, క్రెడిట్ అప్రైజల్, క్రెడిట్ బ్యూరో తనిఖీలు, క్రెడిట్

స్కోరింగ్ నమూనాలు మరియు వ్యాపార వ్యూహాలను అభివృద్ధి చేయడం, మోసం గుర్తింపు మరియు మనీలాండరింగ్ నిరోధక బాధ్యతల కోసం, అలాగే క్రెడిట్ ఇన్ఫర్మేషన్ కంపెనీలు, ఇన్ఫర్మేషన్ యుటిలిటీలు, ఇతర బ్యాంకులు మరియు ఆర్థిక సంస్థలకు మరియు నియంత్రణ అధికారులు, దర్యాప్తు సంస్థలు, న్యాయ, పాక్షిక-న్యాయ మరియు చట్టబద్ధమైన అధికారులతో ఐఇసి డేటాను పంచుకోవడం మరియు వెల్లడించడం కోసం] [ఉపయోగించడం, యాక్సెస్ చేయడం, ప్రాసెస్ చేయడం, నిల్వ చేయడం, ధృవీకరించడం, ప్రొఫైల్, విశ్లేషించడం, పంచుకోవడం, బదిలీ చేయడం మరియు వెల్లడించడం].

2. జోకాటా ద్వారా ఐఇసి డేటా సంబంధిత ఏదైనా ఉల్లంఘన లేదా దుర్వినియోగానికి నేను/మేము బ్యాంకును బాధ్యులుగా చేయము లేదా బాధ్యత వహించాల్సిందిగా కోరము మరియు జోకాటా ద్వారా నా/మా ఐఇసి డేటా వినియోగాన్ని ఏ విధంగానైనా ఆడిట్ చేయడానికి, పర్యవేక్షించడానికి, సమీక్షించడానికి మరియు అంచనా వేయడానికి బ్యాంక్ బాధ్యత వహించదని నేను/మేము అంగీకరిస్తున్నాము, ధృవీకరిస్తున్నాము మరియు అంగీకరిస్తున్నాము.

**8. టిఒడి (తాత్కాలిక ఓవర్ డ్రాఫ్ట్)**

విడుదల చేసిన ఓవర్‌డ్రాఫ్ట్ మొత్తాన్ని పైన పేర్కొన్న ఉద్దేశం కోసం మాత్రమే ఉపయోగిస్తామని మరియు ఆర్బిట్రేజ్, వ్యక్తిగత ట్రేడింగ్, తాకట్టు పెట్టిన సెక్యూరిటీలు/మ్యూచువల్ ఫండ్‌లు/ డిబెంచర్లలో పెట్టుబడి కోసం ఉపయోగించబోమని మేము ధృవీకరిస్తున్నాము మరియు పైన పేర్కొన్న రోజున పైన పేర్కొన్న ఓవర్‌డ్రాఫ్ట్ క్రమబద్ధీకరించబడుతుందని మేము హామీ ఇస్తున్నాము. అలాగే, చెల్లింపు మరియు /లేదా సంస్థాగత ట్రేడ్‌లకు వ్యతిరేకంగా టిఒడిని అనుమతించడం వల్ల బ్యాంక్ ఎదుర్కొనే ఏదైనా నష్టం/ప్రమాదం/డ్యామేజీ నుండి బ్యాంకును రక్షించడానికి మరియు దానిని హానిరహితంగా ఉంచడానికి మేము హామీ ఇస్తున్నాము. అలాంటి నష్టం/రిస్క్/డ్యామేజీని వడ్డీతో పాటు బ్యాంకు ఎప్పటికప్పుడు సూచించిన గరిష్ట రుణ రేటుకు మరియు వర్తించే చోట గడువు ముగిసిన వడ్డీకి మీ నుండి డిమాండ్ మేరకు మేము తిరిగి చెల్లిస్తాము. చెల్లింపునకు వ్యతిరేకంగా టిఒడి విషయంలో సెటిల్‌మెంట్ ఖాతా నుండి లేదా బ్యాంకుకు టిఒడి బాధ్యతను నెరవేర్చడంలో ఏదైనా లోటు ఏర్పడితే బ్యాంకుతో నిర్వహించబడుతున్న కంపెనీ ఖాతాల నుండి నిధుల బదిలీకి మా బేషరతు ఆథరైజేషన్‌ను దయచేసి అంగీకరించాల్సిందిగా మేము మిమ్మల్ని అభ్యర్థిస్తున్నాము. ఈ బదిలీ కేవలం ఖాతాదారుని సొంత పూచీ మరియు బాధ్యత మీద మాత్రమే జరుగుతుంది. ఎప్పటికప్పుడు అమలులో ఉన్న విధంగా, బ్యాంక్ నియమాలకు మేము కట్టుబడి ఉంటాము. ఏవైనా ఛార్జీలు ఉంటే, మీ బ్యాంకులోని మా నిర్దేశిత ఖాతా నుండి మీరు వాటిని డెబిట్ చేసుకోవచ్చు. పైన పేర్కొన్న సౌకర్యం అనేది బ్యాంకు ఎప్పటికప్పుడు విధించే రేటు ప్రకారం అందించబడుతుందని మేము అర్థం చేసుకున్నాము.

**29. యాక్సిస్ మొబైల్ కార్పొరేట్‌లో ఎంపిన్‌తో లాగిన్ అవ్వండి**

**రిజిస్ట్రేషన్:**

మొబైల్ బ్యాంకింగ్ అప్లికేషన్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ సమయంలో, ఎంపిన్ సెట్ చేయాల్సిందిగా వినియోగదారున్ని అడుగుతారు మరియు వినియోగదారు తన సొంత పూచీ మరియు తదనంతర పరిణామాలకు లోబడి, వీలైనన్ని సార్లు

ఎంపిన్ మార్చుకునే స్వేచ్ఛను కలిగి ఉంటారు. మార్చబడిన ఎంపిన్ గోప్యతను కాపాడుకోవడానికి వినియోగదారు మాత్రమే పూర్తిగా బాధ్యత వహిస్తారు మరియు అధీకృత వినియోగదారు కాకుండా మరే ఇతర వ్యక్తి అయినా సదరు ఎంపిన్‌ని దుర్వినియోగం చేస్తే, దానికి బ్యాంక్ ఏ విధంగానూ బాధ్యత వహించదు.

మొబైల్ బ్యాంకింగ్ సౌకర్యాన్ని దుర్వినియోగం చేయడం/అనధికారికంగా ఉపయోగించడం వల్ల వినియోగదారునికి కలిగే నష్టంతో సహా, ఈ విషయంలో బ్యాంక్ ఎలాంటి బాధ్యత వహించదు.

ఒకవేళ యూజర్ ఎంపిన్‌ను మర్చిపోతే, మొబైల్ బ్యాంకింగ్ అప్లికేషన్‌లో కొత్త ఎంపిన్‌ను రీసెట్ చేయడానికి ఒక ఫీచర్ ఉంది

యాక్సిస్ బ్యాంక్ తన అభీష్టానుసారం నిర్దేశించిన విధంగా, మొబైల్ ఫోన్ నంబర్‌ను ధృవీకరించడం ద్వారా మరియు/లేదా ఎంపిన్‌ను ధృవీకరించడం ద్వారా, వినియోగదారును ప్రామాణీకరించే పద్ధతిని అవలంబిస్తుంది

పైన పేర్కొన్న ప్రామాణీకరణ పద్ధతులను అనధికారికంగా యాక్సెస్ చేయడం మరియు/లేదా ఉపయోగించడం వల్ల వినియోగదారు ఖాతా(ల) భద్రతకు ప్రమాదం ఏర్పడవచ్చు. కాబట్టి, ధృవీకరణ పద్ధతుల వినియోగానికి సంబంధించిన ఏవైనా చట్టపరమైన నష్టాలను నివారించడం కోసం మొబైల్ ఫోన్ నంబర్, ఎంపిన్ లేదా యాక్సిస్ బ్యాంక్ అభీష్టానుసారం నిర్దేశించబడే ఏదైనా ఇతర ధృవీకరణ పద్ధతి లాంటి ప్రామాణీకరణ పారామితుల పూర్తి గోప్యత, రహస్య భద్రత మరియు రక్షణను వినియోగదారు నిర్ధారించుకోవాలి.

యాక్సిస్ మొబైల్ కార్పొరేట్ కింద అందించే సేవలు - భారతీయ పౌరులు మరియు రిజిస్ట్రేషన్ తేదీ నాటికి 18 సంవత్సరాల కంటే ఎక్కువ వయస్సు ఉన్న వినియోగదారులకు అందుబాటులో ఉంటాయి, యాక్సిస్ మొబైల్ కార్పొరేట్ అప్లికేషన్‌ను డౌన్‌లోడ్ చేసుకుని, దానిని విజయవంతంగా ఇన్‌స్టాల్ చేసుకుని, ఆ తర్వాత వర్తించే ఆధారాలతో తమను తాను ప్రామాణీకరించుకుని, తమ ఎంపిన్‌ను ఏర్పాటు చేసుకోవడానికి లోబడి ఇది ఉంటుంది.

**యూజర్ లయబిలిటీలు మరియు బాధ్యతలు:**

1. పైన పేర్కొన్న సేవలను ఉపయోగించడం కోసం తన మొబైల్ ఫోన్ మరియు ఎంపిన్‌ను సురక్షితంగా ఉంచుకోవాల్సిన బాధ్యత పూర్తిగా వినియోగదారు మీదే ఉంటుంది.
2. పైన పేర్కొన్న ఎంపిన్ లేదా యాక్సిస్ మొబైల్ కార్పొరేట్‌లో అందించిన ఆధారాలను అనధికారికంగా లేదా చట్టవిరుద్ధంగా ఉపయోగించినందుకు, లేదా ఇచ్చిన ఏదైనా మోసపూరిత లేదా తప్పు ఆదేశాల వల్ల బ్యాంక్ ఎదుర్కొనే ఏవైనా ఆర్థిక ఛార్జీలకు వినియోగదారు మాత్రమే బాధ్యత వహిస్తారు మరియు వాటిని వినియోగదారు మాత్రమే చెల్లించాల్సి ఉంటుంది.
3. పేర్కొన్న సేవల ప్రయోజనాల కోసం, చెల్లుబాటు అయ్యే ఎంపిన్‌తో వినియోగదారు నమోదు చేసిన మొబైల్ ఫోన్ నంబర్ నుండి జరిగే ఏదైనా లావాదేవీని, వినియోగదారు తన స్వంత అభీష్టానుసారం ప్రారంభించినట్టుగా భావించబడుతుందని వినియోగదారు అంగీకరిస్తున్నారు

**సేవ సంబంధిత ఇతర నిబంధనలు:**

1. తన ఎంపిన్/ఓటిపి/కోడ్/పాస్‌వర్డ్ గోప్యతను కాపాడుకోవడానికి వినియోగదారు బాధ్యత వహించాలి మరియు అలాంటి ఎంపిన్/ఓటిపి/పాస్‌కోడ్/పాస్‌వర్డ్‌ను ఉపయోగించడం లేదా దుర్వినియోగం చేయడం వల్ల తలెత్తే అన్ని పరిణామాలకు కూడా వినియోగదారు మాత్రమే బాధ్యత వహించాలి.
2. యాక్సిస్ మొబైల్ – కార్పొరేట్ అప్లికేషన్‌లో తన తరఫున జరిగిన ఏదైనా అనధికారిక ఉపయోగం/యాక్సెస్ గురించి లేదా ఎంపిన్/ఓటిపి/పాస్‌కోడ్/పాస్‌వర్డ్ దుర్వినియోగం గురించి లేదా సేవలకు సంబంధించి తనకు తెలిసిన ఏదైనా ఇతరత్రా భద్రతా ఉల్లంఘన గురించి, సహేతుకమైన సమయం లోపు యాక్సిస్ బ్యాంక్‌కు తక్షణం తెలియజేయడంలో వినియోగదారు నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల లేదా విఫలం కావడం వల్ల కలిగే అన్ని నష్టాలకు వినియోగదారు మాత్రమే బాధ్యత వహిస్తారు.
3. తాను అందించే ఏవైనా సూచనలనేవి అలాంటి సేవలను పొందడం కోసం తాను ఉపయోగించే ప్రామాణిక ఎంపిన్/ఓటిపి/పాస్‌కోడ్/పాస్‌వర్డ్‌ను ధృవీకరించిన తర్వాతే అమలు చేయబడతాయని వినియోగదారు నిర్ధారిస్తున్నారు

**డిస్‌క్లెయిమర్‌లు:** యూజర్ సంబంధిత ఎంపిన్, పాస్‌వర్డ్, పాస్‌కోడ్, ఓటిపి లేదా మొబైల్ ఫోన్ లేదా మొబైల్ ఫోన్ నంబర్ ఉపయోగించి మోసపూరిత, నకిలీ లేదా తప్పు లావాదేవీల సూచనలు ఇచ్చిన సందర్భంలో, యూజర్ సంబంధిత ఎంపిన్, పాస్‌వర్డ్, పాస్‌కోడ్, ఓటిపి లేదా మొబైల్ ఫోన్ లేదా మొబైల్ ఫోన్ నంబర్ సంబంధిత ఏదైనా అనధికారిక ఉపయోగం జరిగితే, తత్ఫలితంగా సంభవించే ఎలాంటి బాధ్యత యాక్సిస్ బ్యాంక్ పై ఉండదు.

### 30. ఎఫ్ఎక్స్ & మార్కెట్స్

నిబంధనలు మరియు షరతులు

### 31. ఫిక్స్‌డ్ డిపాజిట్ - నిబంధనలు మరియు షరతులు

డిజిటల్ ఫిక్స్‌డ్ డిపాజిట్‌కు సంబంధించిన వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం ఇక్కడ క్లిక్ చేయండి

### 32. డెబిట్ కార్డులు

నిబంధనలు మరియు షరతులు